WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 28 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 86
పేజీలు: 08 | వెల: రూ.2:00




## కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల మంజూరు

ఏప్రిల్ 1నుంచి ప్రారంభానికి ఆదేశాలు

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు- చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు

మిగతా 2 లో..



## సెంట్రల్ వర్సిటీ భూముల వేలం ఆపండి

సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం పక్రియను వెంటనే ఆపాలని సిఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని

మిగతా 2 లో..

# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

## జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తిలేదు

## 24నుంచి 19శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం

## 11 ఏళ్లయినా ఎపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

### అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

### కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం

మిగతా 2 లో..



# ఐదేళ్లలో 4లక్షల 3,664కోట్ల అప్పులు

## కార్పొరేషన్ల ద్వారా అప్పు రూ.2లక్షల 20వేల కోట్లు

## అసెంబ్లీలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన భట్టి

## బడ్జెట్ వివరాలను వివరించిన సర్కార్

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు

మిగతా 2 లో..



# కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు

- నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు
- తెలంగాణను అప్పలకుప్ప చేసి అప్పగించారు
- అప్పలకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది
- కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధాచేశారు
- కేటీఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఆగ్రహం
- అప్పలపై బీఆర్ఎస్‌ను కడిగిపారేసిన రేవంత్
- ఏక మొత్తంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే
- ఎప్పడెప్పడు ఎంతెంత చేశారో లెక్కలు చెప్పిన సీఎం
- వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు.

మిగతా 2 లో..

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

- మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది?
- దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది?
- బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కేటీఆర్

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం: కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద

మిగతా 3 లో..

# సహాయక చర్యలు వేగవంతం

## టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్

మహబూబ్‌నగర్,మార్చి27(సాక్ష్యం): దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం



నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు.

మిగతా 2 లో..

# వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల పూర్తి

## దేవన్న పేట పంప్‌హౌజ్ ప్రారంభించిన మంత్రులు



వరంగల్,మార్చి27(సాక్ష్యం): వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్‌ను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి స్విచ్ ఆన్ చేసి గురువారం ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద గోదావరి జలాలకు మంత్రులు ఇద్దరు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..

మిగతా 2 లో..

# కఠిన వైఖరితో ఉంటాం

## అక్రమ వలసదారులకు ఇదేమీ ధర్మసత్రం కాదు

## చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం

- దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది
- ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా
- ఓలా, ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం
- చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం
- త్వరలోనే దీశీయంగా క్యాబ్ సర్వీసులు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి27(సాక్ష్యం): అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు. వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని

మిగతా 3 లో..

# పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

- వచ్చేనెల 7న కౌంటర్ దాఖలుకు కోర్టు ఆదేశం
- లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్
- టెన్త్ పేపర్ లీకేజీపై నిరసన
- బోర్డు కార్యాలయం ముందు బిఆర్ఎస్‌వి ధర్నా



నల్గొండ, మార్చి27(సాక్ష్యం): నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్

మిగతా 3 లో..

## సంపాదకీయం

### వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యుతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి.ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

## డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శనకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు- చేశామని వివరించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించ బోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని, జనాభా నియంత్రణపై కేంద్ర ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలుపాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు

మొదటిపేజీ తరువాయి..

కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమిషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పొరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పుల్లో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు. తెలంగాణ అప్పులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అప్పులపై లెక్కలతో సహా ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కడిగిపారేశారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాడే నాటికి రాష్ట్ర అప్పు 72,615 కోట్లు-. ఇతర కార్పొరేషన్ల అప్పు రూ.16,900 కోట్లు-. ఇతర గ్యారెంటీల కింద తెచ్చిన అప్పులు రూ.5000 వేల కోట్లు. ఇవి మొత్తం కలిపి రూ.90,161 కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని బీఆర్ఎస్‌కు అప్పగించాం. 2023లో మళ్లీ మేం అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న అప్పులు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి తెలంగాణ అప్పులు రూ.7.05 లక్షల కోట్లు' అని సీఎం రేవంత్ రెడ్డి లెక్కలతో సహా వివరించి బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టారు. దివాళా తీసిన రాష్ట్రాన్ని మాకు అప్పగించి వెళ్లారని ఫైర్ అయ్యారు. మేం అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో రూ.1.58 వేల కోట్లే అప్పు చేశాం. అందులో బీఆర్ఎస్ చేసిన అప్పులకే సగం మిత్తీలు కట్టామన్నారు. రాష్ట్ర అప్పులకు మిత్తీలు కట్టేందుకే రూ.6లక్షల కోట్లు- తేవాల్సిన పరిస్థితి ఉందన్నారు. మీరు చేసిన అప్పులు, తప్పులకు రాష్ట్రం శిక్ష అనుభవించాల్సి వస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చేసిన రైతు రుణమాఫీపైన సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఏకమొత్తంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తామన్నారు.. ఎన్నికలయ్యాక రుణమాఫీకి ఐదేళ్లు పట్టింది.. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు చేయలేదని.. తీరా ఎన్నికల ముందు చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లలో 21 లక్షల మంది రైతులకు రూ.16,908 కోట్లు- రుణమాఫీ చేశారు. కానీ, మేం 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్లు-.. రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. వాళ్లు పదేళ్లలో చేసిన దానికంటే మేం పది నెలల్లోనే ఎక్కువ చేశామని.. ఎన్నికల సమయంలో వాళ్లు ఎగ్గొట్టిన రైతు బంధు కూడా మేమే ఇచ్చామని అన్నారు. వాళ్లు పదేళ్లలో చేయలేని పనులను 10 నెలల్లోనే మేం చేస్తే ఓర్వలేక కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు.

## సెట్రల్ వర్సిటీ భూముల వేలం ఆపండి

మొదటిపేజీ తరువాయి..

వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవ వైవిధ్యంతో కూడిన ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్‌లా మార్చవద్దని కిషన్ రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

## కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల మంజూరు

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి ఎ-క్సై-÷-సజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎ-క్సై-÷-సజ్ పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.

## వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల పూర్తి

మొదటిపేజీ తరువాయి..

వరంగల్ ప్రజలకు మాటిస్తున్నాం.. 2026 డిసెంబర్ లోగా దేవాదుల ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉంది. ఇందులో మూడవ ఫేస్ దేవన్నపేట పంప్ హౌజ్‌ను ఇవాళ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 600 క్యూసెక్కుల నీటిని ఈ మోటార్ ద్వారా ఎత్తిపోస్తున్నామని తెలిపారు. 15 రోజుల్లో మరొక మోటార్‌ను అందుబాటు-లోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి సాగు, తాగు నీరందిస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా ఇందిరమ్మ ప్రభుత్వం అందరి సంక్షేమ కోసం పని చేస్తోందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో స్టార్ట్ అయిన దేవాదుల పనులు ఇప్పుడు అదే ప్రభుత్వంలో పూర్తి



అవుతున్నాయన్నారు. దేవాదుల ప్రాజెక్ట్‌లోని దేవన్నపేట మోటారును ప్రారంభించామని.. దీని ద్వారా 600 నుంచి 650 క్యూసెక్కుల నీళ్లు ధర్మసాగర్‌కు చేరుతాయని తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలంగా మార్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఒక మోటార్ ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడి నుంచి గోదావరి జలాలు ధర్మసాగర్ రిజర్వాయర్‌లోకి చేరుకున్నాయి. అనంతరం అక్కడ ఇద్దరు మంత్రులు పూజలు నిర్వహించారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని, ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

## సహాయక చర్యలు వేగవంతం

మొదటిపేజీ తరువాయి..

సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవసరమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుం దని పేర్కొన్నారు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్.చంద్ర, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, క్యాడవర్ డాగ్ ప్రతినిధి బృందం తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లలో 4లక్షల 3,664కోట్ల అప్పులు

మొదటిపేజీ తరువాయి..

సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది.2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.



# కఠిన వైఖరితో ఉంటాం

మొదటిపేజీ తరువాయి..

కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చోరబాటు- దారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 ప్రకారం.. ఎవరైనా నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్ లోకి ప్రవేశిస్తే లేదా దేశంలో ఉంటున్నట్లు- తేలితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు- 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీ- ఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. అక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాలలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటుకాబోతుందని, అప్పుడు వారి భరతం పడతామని అన్నారు. ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్నాయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు.

మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ అందుబాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు-లో ప్రకటించారు.

ఈ సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు- సర్వీస్ ప్రొవైడ్లంగ్ల÷న ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ- ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ- మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే ఢిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా ఢిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు.

ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు-కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

## వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

మొదటిపేజీ తరువాయి..

రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు – నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా’ మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోపా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి.. -క్రై-మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. వ్యవసాయ విస్తరణ అధికారులను, పోలీసులను సస్పెండ్ చేశారు.. ప్రజాపాలన ఇలా ఉందంటూ కేటీ-ఆర్ తీవ్రంగా విమర్శించారు. ఇక్కడ సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. రంకెలు వేస్తామంటే కుదరదు. ప్రతిపక్షాల మీద మాటలతోని డైలాగులతో దాడి చేస్తా అంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది.

## పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

మొదటిపేజీ తరువాయి..

పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. జుక్కల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్మెరటల్ ఆఫీసర్ భీం, ఇన్విజిలేటర్ దీపికపై సస్పెన్షన్ వేటు వేశారు.

పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో పదవ తరగతి ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎస్ఎస్‌సీ బోర్డు కార్యాలయాన్ని ముట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా నిర్వహించారు. సీమాంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కయి పదోతరగతి ప్రశ్నపత్రాలను రేవంత్ రెడ్డి అమ్ముకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నప్పటికీ పరీక్షలకు ముందు సమీక్షించకుండా, పరీక్షలు నిర్వహించడం వల్లే నకిరేకల్, మంచిర్యాల, వికారాబాద్, జుక్కల్‌లో పేపర్ లీకు జరిగిందని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ బాధ్యుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ భాధ్యులను వేంటనే ఆరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నాలుగు పరీక్షలు నిర్వహిస్తే నాలుగు ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడం చూస్తుంటే విద్యాశాఖ ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మ-క్రై-÷-క కాంగ్రెస్ ఎమ్మెల్యేలే లీకులకు పాల్పడటం సిగ్గుచేటు- అన్నారు. పరీక్షలు సరిగ్గా నిర్వహించమని కోరితే రేవంత్ రెడ్డి డైరెక్షన్లో కేటీ-ఆర్‌పై నకిరేకల్‌లో అక్రమ కేసు పెట్టారన్నారు. ముఖ్యమంత్రి పేషి నుండి ఆర్డర్ రాగానే సెకండ్లలో కేసులు నమోదు చేస్తున్నారు.. కానీ పేపర్ లీకేజీ కేసులో అసలు నిందితులను తప్పించారని ఆయన అన్నారు. పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మేము న్యాయ పరంగా కొట్లాడుతామన్నారు.

### నిశ్చితార్థం అయిన తర్వాత బట్టతల ఉందని పెళ్లికి నిరాకరణ

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): నిశ్చితార్థం అయిన తర్వాత పెళ్లికి యువతి నిరాకరించడంతో యువకుడు మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఈ విషాదకర ఘటన హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. గుజరాత్‌కు చెందిన ప్రకాష్‌మాల్ దంపతులకు ఇద్దరు కుమారులు.. వీరిలో చిన్న కుమారుడు పురోహిత్ కిషోర్ ఎంబీబీఎస్ డాక్టర్‌గా అల్వాల్ బస్తీ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు.. ఈ క్రమంలోనే.. కిషోర్‌కు కొన్నిరోజుల కిందట ఓ అమ్మాయితో నిశ్చితార్థం జరిగింది. అంతా బాగానే ఉందనుకున్న క్రమంలోనే.. కిషోర్ కు బట్టతల ఉండడం, ఇతర కారణాల వల్ల ఆ అమ్మాయి అతనితో పెళ్లికి నిరాకరించింది.. దీంతో నిశ్చితార్థం అర్థాంతరంగా రద్దయింది. ఆ తర్వాత కిషోర్ కు వివాహం చేసేందుకు కుటుంబసభ్యులు సంబంధాలను చూస్తున్నా కుదరడం లేదు.. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన కిషోర్ బుధవారం ఉదయం తన ద్విచక్రవాహనంపై ఇంట్లో నుంచి బటయకు వెళ్లాడు.. ఆ తర్వాత బొల్లారం వెళ్లి అక్కడ రైల్వేస్టేషన్ వద్ద వాహనాన్ని ఉంచాడు.. అనంతరం సమీపంలోని క్యావలరీ బ్యారక్ రైల్వేస్టేషన్ ప్రాంతానికి చేరుకున్న కిషోర్.. నిజామాబాద్ నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న హుజూర్‌సాహిబ్ నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. గుర్తించిన రైలు లోకో పైలెట్.. జీఆర్పీ పోలీసులకు సమాచారాన్ని అందించారు.. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. అతని వద్ద ఉన్న గుర్తింపు కార్డు చిరునామా ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు.. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గురువారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. కిషోర్ మృతితో కుటుంబంలో విషాదఛాయులు అలుముకున్నాయి..

## పోలవరాన్ని నాశనం చేసిందే చంద్రబాబు

### మాజీమంత్రి అంబటి రాంబాబు ఫైర్

అమరావతి,మార్చి27(సాక్ష్యం):
పోలవరం ప్రాజెక్టు పై ముఖ్యమంత్రి చంద్రబాబు గత జగన్ ప్రభుత్వంపై అన్ని అబద్దాలే మాట్లాడుతున్నారని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గురువారం ఏపీ సీఎం పోలవరం ప్రాజెక్టును సందర్శించి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలనపై విరుచుకు పడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను రాంబాబు తిప్పికొట్టారు. పోలవరం నిధులు ప్రభుత్వానికి మళ్లించినట్లు రుజువు చేస్తే చంద్రబాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తానని అన్నారు. పోలవరాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబుయేనని విమర్శించారు. వైఎస్ జగన్ హయాంలో పోలవరం పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగాయని వెల్లడించారు. అబద్దాలు చెప్పటంలో అందరికన్నా పెద్దవాడు, నిజాలు చెప్పటంలో అందరికన్నా చిన్నవాడు చంద్రబాబేనని ఎద్దేవా చేశారు. పోలవరం నిర్మాణం సమయంలో రాష్ట్ర ప్రభుత్వమే పోలవరానికి ముందుగా డబ్బులు ఖర్చు పెట్టిన తరువాత కేంద్రం రీయింబర్ చేయడానికి కేంద్రంతో చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఇందులో డబ్బుల మళ్లింపు ఎక్కడ ఉంటు-ందని ప్రశ్నించారు.

## ఉగాది ఉత్సవాలకు భారీగా భద్రత

శ్రీశైలం,మార్చి27(సాక్ష్యం): శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో జరుగనున్న ఉగాది బ్రహ్మోత్సవాలకు పోలీసుశాఖ భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో అక్కడక్కడ జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకుని బ్రహ్మోత్సవాలకు భారీగా భద్రతా సిబ్బందిని మోహరించినట్లు- ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. అంకిత భావంతో, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తారన్నారు. రాయలసీమలోని నంద్యాల, కుర్నూలు, కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన ఆరుగురు డీఎస్పీలు, 40 మంది సీఐలు, వంద మంది ఎస్సైలు, సుమారు 1500 మంది సివిల్ పోలీసులు, 200 మంది ఆర్మ్‌డ్ పోలీసులు, 200 మంది ఏపీఎస్పీ పోలీసులు, మరో వంద బంది స్పెషల్ పార్టీ పోలీసులను బందోబస్తులో మోహరించినట్లు- పేర్కొన్నారు. ఉగాది బ్రహ్మోత్సవాల్లో సుమారు 800 సీసీ కెమెరాలు, మూడు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు-చేసినట్లు- పేర్కొన్నారు. ట్రాఫిక్ కోసం 15 బ్లాకోట్స్, పది రక్షక్ వెహికిల్స్‌ను వినియోగించనున్నట్లు- పేర్కొన్నారు. దొంగతనాలను నివారించేందుకు -క్రై-మ్ పోలీసుల సేవలను వినియోగించనున్నట్లు- తెలిపారు. సెక్యూరిటీ-లో భాగంగా బాంబ్ డిస్పోజల్ టీ-మ్స్, క్యూలైన్స్ వద్ద తనిఖీ చేసేందుకు డీఎఫ్ఎండీ, హెచ్‌హెచ్ఎండీల సేవలు వినియోగించనున్నట్లు- పేర్కొన్నారు. సమావేశంలో నంద్యాల ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్, శ్రీశైలం టౌన్-1 సీఐ జీ ప్రసాదరావు పాల్గొన్నారు.

## భూసంస్కరణలపై కీలక నిర్ణయం

### అసైన్‌మెంట్కమిటీల ఏర్పాటు

అమరావతి,మార్చి27(సాక్ష్యం): భూ సంస్కరణల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. అసైన్మెంట్ కమిటీలను ఏర్పాటు-చేసింది.. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. జిల్లా ఇంఛార్జ్ మంత్రి చైర్మన్ గా.. జిల్లా మంత్రి.. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే.. జాయింట్ కలెక్టర్.. ఆర్డీవో సభ్యులుగా కమిటీ ఏర్పాటు- చేసింది ప్రభుత్వం.. ఇక, ఈ అసైన్మెంట్ కమిటీల్లో ప్రత్యేక ఆహ్వానితుడుగా ఆ ప్రాంత ఎమ్మెల్సీ కూడా ఉండనున్నారు.. ప్రభుత్వ భూమిని గుర్తించడం.. పేదలకు భూమి ఇవ్వడం.. ఆయా జిల్లాలో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం అసైన్మెంట్ కమిటీ-ల ఏర్పాటు- చేసింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్.. అసైన్మెంట్ కమిటీ-ల ఏర్పాటు-తో భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది.. కాగా, గత ప్రభుత్వ హయాంలో భారీ ఎత్తున భూ ఆక్రమణలు జరిగాయి.. అవకతవకలు జరిగాయని టీ-డీపీ, జనసేన, బీజేపీ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. పలు సందర్భాల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ అంశాలను ప్రస్తావించిన విషయం విదితమే..

## విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలి

### నేడు విద్యుత్ కార్యాలయా వద్ద ధర్నాలకు సిపిఎం పిలుపు

విజయనగరం,మార్చి27(సాక్ష్యం): సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ ట్రూఅప్ చార్జీలు రద్దు చేయాలని, ఆదానితో చేసుకున్న సేకి విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 28న విద్యుత్ కార్యాలయాల వద్ధ ధర్నాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు పిలుపునిచ్చారు. విద్యుత్ సాకులు పుస్తకం విజయనగరం కోట వద్ద కార్మికులుతో కలిసి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎటు-వంటి విద్యుత్ చార్జీలు పెంచమని చెపుతూనె ట్రూఅప్ చార్జీలు, పేరుతో ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేసింది మరల ఇప్పుడు సేకి ఒప్పందం ప్రకారం విద్యుత్ భారాలు ప్రజలపై వేయడం దుర్మార్గం అని తక్షణమే సేకి ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ట్రూఅప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే మరో విద్యుత్ ప్రజా పోరాటం గా మారుతుందని హెచ్చరించారు. రేపు విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దర్శకుడు రమేష్ సోదరి మృతి

అమరావతి, మార్చి27(సాక్ష్యం): టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. అతడి సోదరి మాదాసు సత్యవతి గురువారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచింది. దీంతో టాలీవుడ్ ప్రముఖులు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సత్యవతి మృతిపట్ల తన సంతాపాన్ని తెలియజేశారు. సత్యవతి మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. దర్శకుడు మెహర్ రమేశ్ సోదరి మాదాసు సత్యవతి హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డాను. సత్యవతి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాను. వారి కుటుంబం విజయవాడలోని మాచవరం ప్రాంతంలో నివసించేది. చదువుకునే రోజుల్లో వేసవి సెలవులు వచ్చినప్పుడు వారి ఇంటికి వెళ్లేవాళ్లం. రమేష్, సత్యవతి కుటుంబంలోని ఇతర సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా సమయం గడిపిన జ్ఞాపకాలు ఉన్నాయి. సత్యవతి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.

## మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

### ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్

అమరావతి, మార్చి27(సాక్ష్యం): తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్తున్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి వెంటనే స్పందించి తిరుమల దేవస్థానాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

## స్టాలిన్ బుట్టలోపడి కేంద్రంపై నిందలు

### డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బీజేపీ

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయిందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

## విద్యార్థులకు శుభవార్త..

### స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజుల దరఖాస్తు గడువు పొడిగింపు

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): తెలంగాణలోని విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజుల దరఖాస్తు గడువు మరోసారి పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థుల బోధన ఫీజులు, ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మే 31 వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి దరఖాస్తు ప్రక్రియ గడువు మార్చి 31తో ముగియనుంది. అయితే మరో మూడునెలలపాటు పొడిగించింది. ఇప్పటికే డిసెంబరు 31తో ముగియాల్సిన గడువును తర్వాత జనవరి 31 వరకు, ఆ తదుపరి మార్చి 31కి వరకు మరోసారి పొడిగించింది. తాజాగా మరోసారి అవకాశం కల్పించింది. కొన్ని ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాలు ఆలస్యం కాగా, ఆయా ప్రవేశాల సమాచారం ప్రభుత్వానికి రావడంలో ఆలస్యమైంది. దీంతో అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. కొత్తగా కోర్సుల్లో చేరిన విద్యార్థులు దాదాపు 5 లక్షల మందికిపైగా ఉంటారని అంచనా. ఇప్పటికి 10 లక్షల వరకు దరఖాస్తులు అందాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మే 31 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2024-25 విద్యాసంవత్సరానికి 11,88,120 మంది విద్యార్థులకు గాను 10,34,074 మంది దరఖాస్తు చేశారు. ఎంబీబీఎస్, పీజీ మెడికల్ ప్రవేశాలు ఇంకా పూర్తికానందున విద్యార్థుల వివరాలను కాళోజీ వర్సిటీ ఎస్సీ సంక్షేమశాఖకు ఇవ్వలేదు. వివరాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు దరఖాస్తు చేయడానికి వీల్లేకుండా పోయింది. దీంతో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి మే 31 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయినవారు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా కళాశాలల యాజమాన్యాలు మే 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.


## ఎసిబికి చిక్కిన విద్యుత్ అధికారి

### లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): అవినీతి అధికారులను ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తూ కటకటాల్లోకి నెడుతున్నా వారి తీరు మారడం లేదు. ఎసిబి అధికారులు దాడుల్లో మరో విద్యుత్ శాఖ అవినీతి అధికారి కటకటాల పాలయ్యాడు. జీడిమెట్ల డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ ఏఈ ఎస్ సురేందర్ రెడ్డి దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో పని చేస్తున్నాడు. దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని బౌరంపేటకు చెందిన ఓ వ్యక్తి కి సంబంధించిన 11 కెవి లైన్ షిఫ్టింగ్ కోసం ఎస్టీమేషన్ వేసేందుకు 30 వేలు రూపాయల లంచం ఆశించడంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదుతో గురువారం 2:45 నిమిషాలకు అవినీతి నిరోధక శాఖ సిటీ- రేంజ్ యూనిట్-2 డిఎస్పీ పి.శ్రీధర్ నేతృత్వంలో డి.పోచంపల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో దాడులు నిర్వహించిన ఎసిబి అధికారులు బాధితుని దగ్గర నుండి 30 వేలు లంచం తీసుకొని కుడి చేతి ద్వారా ప్యాంట్ జేబులో పెట్టు-కుంటు-ండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. సదరు ఏఈ సురేందర్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో విధులు నిర్వహిస్తూ పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు-న్నట్లు- సమాచారం. అతనిని అరెస్ట్ చేసిన అధికారులు విచారణ నిమిత్తం నాంపల్లి ఎసిబి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం రహస్యంగా ఉంచుతామన్నారు.

## దంచికొడుతున్న ఎండలు

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం):
తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు



పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత ఉపయోగించుకోవాలి

సాక్ష్యం ( మెదక్ ప్రతినిధి మార్చి 27)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించింది.రాష్ట్రంలోని అర్హులైన యువకులకు



ప్రభుత్వం రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం చేయనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారు.చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.50 వేల రుణాన్ని అందిస్తుంది. వీరు ఒక్క రూపాయి కూడా తిరిగి కట్టాల్సిన పని లేదు. అలాంటి వ్యాపారులకు నూరుశాతం రాయితీతో రుణాలను మంజూరు చేయనుంది. అలాగే, రూ.లక్ష లోపు యూనిట్లకు గతంలో 80 శాతం రాయితీ ఉండగా.. ఇప్పుడు దానిని 90 శాతానికి పెంచారు. అంటే, రూ.లక్ష లోపు యూనిట్ కోసం లబ్ధిదారుడు కేవలం రూ.10 వేలు చెల్లిస్తే సరిపోతుంది. రూ.1-2 లక్షల లోపు ఖరీదు చేసే యూనిట్లకు రాయితీని 80 శాతానికి పెంచారు. రూ.2-4 లక్షల యూనిట్లకు రాయితీ 70 శాతంగా నిర్ణయించారు. స్వయం ఉపాధి పథకాల కోసం ఎదురు చూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్తే. ప్రభుత్వం సబ్సిడీ వాటాను పెంచడంతో చాలా మందికి ఆర్థికంగా సహాయం అందుతుంది. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి కావున ప్రతి ఒక్కరు ఇ పథకాన్ని ఉపయోగించుకోవాలి అని అన్నారు.

## ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు వినతి పత్రం అందజేసిన వికర్ సెక్షన్ బస్తీ వాసులు

కంటోన్మెంట్ మార్చి 27 (సాక్ష్యం న్యూస్)

కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 5 వ వార్డ్ సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ బస్తీ వాసులు ఈరోజు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను తుకారాం



గేట్ లోని నివాసంలో కలిసి తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా బస్తీ లో నీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మాణం, కొత్త బోర్ వెల్ లు, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, మందు పిచికారి తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కంటోన్మెంట్ అధికారులతో మాట్లాడి బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సిసి రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## కమలాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**పాల్గొన్న ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, పట్లోళ్ల సంజీవరెడ్డి**

నారాయణఖేడ్ నియోజకవర్గంబిమార్చ్ 27(సాక్ష్యం న్యూస్ )

మనూర్ మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న లిగౌరవ చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారు



మరియు గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా వారు విగ్రహావిష్కరణ చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలను వేసి వారిని స్మరించుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ మన దేశం కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ఒక గొప్ప వ్యక్తిగా నిలిచారని వారు చేసిన సేవలు మనం ఎప్పుడు మరచిపోనివని కానీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని కించపరిచే విధంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గారు మాట్లాడిన తీరును ప్రజల గమనించాలని బిజెపి చేస్తున్న కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టాలని వారు అన్నారు రాజ్యాంగ రక్షణ కోసం అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి రాకేష్ శేట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జై భీమ్ ఆర్మీ సభ్యులు,కమలాపూర్,మరియు మానూర్ మండల ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ కు ఘనంగా వీడ్కోలు

### - హరిపిరాల హైస్కూల్లో ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానోత్సవం

సాక్ష్యం న్యూస్ మార్చి 27 దంతాలపల్లి ప్రతినిధి:

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని హరిపిరాల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు బోధిస్తున్న తండాల చంద్ర ప్రకాష్ గౌడ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ఆవరణంలో హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ - శోభారాణి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు చంద్ర ప్రకాష్ తన సర్వీస్ లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. విద్యారంగా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, ఈ వృత్తిలో విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందుతుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం చంద్ర ప్రకాష్- శోభారాణి దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ, బంధుమిత్రులు, విద్యార్థులు శాలువాలు, మేమొంటో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. రవి, సుధాకరా చారి, మధుకర్ రెడ్డి, సంపత్ కుమార్, శంకర్, సంపత్, రవీందర్ , తస్లీమా మహేందర్, మౌనిక, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు,



రాజేశ్వర్, నారాయణ, కుమార్, ఆంజనేయులు, పిడి రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం - ఒకే ఎన్నిక తో మరింత అభివృద్ధి సాధ్యం

### బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మదన్ నాయక్

సాక్ష్యం న్యూస్ మార్చి 27 దంతాలపల్లి ప్రతినిధి:

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక బిజెపి దృష్టికోణం భారత దేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణల పై నిర్వహించిన కార్యశాలలో ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ మదన్ నాయక్ పాల్గొని వారు బిజెపి నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ..దేశ సంపద, వ్యయ నియంత్రణ ప్రతి ఎన్నిక కోసం ఖర్చు చేసే వేల కోట్ల రూపాయల ప్రజా ధనం ఆదా అవుతుందని శాశ్వత అభివృద్ధి ప్రభుత్వం పాలనపై దృష్టి సారించేందుకు వీలవుతుంది. తరచూ జరిగే ఎన్నికల వల్ల పాలనా పనులు అంతరాయమవ్వకుండా ఉంటాయి.ఎన్నికల కమిషన్‌పై భారం తగ్గింపు నిరంతర ఎన్నికల నిర్వహణ భారాన్ని తగ్గిస్తుంది,సిబ్బంది వినియోగం



మెరుగుపడుతుంది,వ్యవసాయ మరియు అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతం ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం తగ్గుతుందని రాజకీయ స్థిరత్వం అసెంబ్లీ %డ% పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండ గాని భరత్ జిల్లా కౌన్సిల్ నెంబర్ రాణి రెడ్డి మండల నాయకులు దాసరి మురళి అల్లం సాయికుమార్ బూత్ అధ్యక్షులు భీష్మ, లింగస్వామి, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగూడూరు ఎస్సైగా ప్రవీణ్

చిన్నగూడూరు, సాక్ష్యం ప్రతినిధి:

చిన్న గూడూరు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రవీణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు




కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఝాన్సీ బదిలీపై వెళ్ళారు.

## ఏప్రిల్ 23 నుండి మే 1 వరకు ఆర్ వి ఎల్ ఎల్ బి ఎస్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 2025

**-కేవలం వీరశైవ లింగాయత్ లింగ బలిజ, జంగమ కులాల వారికి మాత్రమే**

**-విన్నర్స్ కి రనర్స్ కి కూడా ప్రైజులు**

**-ట్రోఫీలు, మెడల్స్ మరియు వ్యక్తిగత ప్రైజులు**

**-ప్రతి మ్యాచ్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్**

**-పలువురు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘ నాయకులకు ఆహ్వానం పత్రికలు**

**రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం క్రికెట్ టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్స్ శెట్టి శివకుమార్ జి. దినేష్ పాటల్**

సంగారెడ్డి ,మార్చ్ 27,

ఏప్రిల్ 23 నుండి మే 1 వరకు ఆర్ వి ఎల్ ఎల్ బి ఎస్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 2025 , రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ది పెవిలియన్ క్రికెట్ గ్రౌండ్ లో క్రికెట్ టోర్నమెంట్ 2025 నిర్వహించనున్నట్లు క్రికెట్ టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్స్ శెట్టి శివకుమార్ , జి దినేష్ పాటిల్ లు వివరించారు. గురువారం సంగారెడ్డి చౌరస్తాలోని ఒక ప్రైవేట్ హోటల్ లో సంగారెడ్డి వీరశైవ లింగాయత్ నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు మధు శేఖర్ ఆయన బృందానికి క్రికెట్ టోర్నమెంట్ ఆహ్వాన పత్రికను వారు అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దినేష్ పాటిల్ శెట్టి శివకుమార్లు మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్ రాష్ట్రంలో ఉన్న కేవలం వీరశైవ లింగాయత్ లింగ బలిజ జంగమ కులాల వారికి మాత్రమే ఉంటుందన్నారు.

ఈ టోర్నమెంట్లో విన్నర్స్ కి రనర్స్ కి కూడా ప్రైజులతో పాటు పలువురు క్రీడాకారులకు ట్రోఫీలు, మెడల్స్ మరియు వ్యక్తిగత ప్రైజుల కూడా ఉంటాయన్నారు .

అలాగే ప్రతి మ్యాచ్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వడం జరుగుతుందని వారు వివరించారు . దేశ మరియు రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఒక కుల సంఘం అది కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ కుల సంఘం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టాత్మకమైన బృహత్ కార్యక్రమమైన క్రికెట్ టోర్నమెంట్ 2025 ని నిర్వహించి, సమాజాన్ని కాకుండా అందరినీ అబ్బురపరిచి చరిత్ర పుటల్లో సగౌరవంగా కులం పేరును సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని , అలాగే వీరశైవ లింగాయత్ లింగ బలిజ క్రీడా క్రీడాకారుల స్ఫూర్తిని పెంపొందిస్తున్నదన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప, రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ నేతృత్వంలో నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కల్లపల్లి రాచప్ప , శివశరణ్ , అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, శివప్రసాద్, అశోక్ బాబు, రాజు పాటిల్, శివరాజ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిర్వహించిన ఎండ్ లైన్ టెస్ట్ పరిశీలన

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని కొల్కూర్ గ్రామంలో గల ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల (ఎస్సి కాలనీ), ప్రాథమికోన్నత పాఠశాల మాచిరెడ్డిపల్లి మరియు ప్రాథమిక పాఠశాల తిమ్మన్నగూడ



పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం ప్రాథమికస్థాయిలో మరియు ఎల్.ఐ.పి కార్యక్రమం ప్రాథమికోన్నతస్థాయిలో విద్యార్థుల కనీస సామర్థ్యాలు పెంపొందించి,సాధించే దిశగా కార్యక్రమం పూర్తి అయినది. దానిలో భాగంగా విద్యార్థులకు ఎండ్ లైన్ టెస్ట్ అన్ని పాఠశాలల్లో నిర్వహించి, మార్కులను ఆన్ లైన్ లో పూర్తిచేయాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన ఎండ్ లైన్ టెస్ట్ పరిశీలించిన జరిగిందని, ఇంకా కొన్ని పాఠశాలల విద్యార్థులకు కనీస సామర్థ్యాలు మెరుగుపడాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాలల హెచ్ ఎం లు లింగం, హెప్సిబా అనిల్ కుమార్ ఇంచార్జీ హెచ్.ఎంలు సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి

### నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఐపిఎస్

ములుగు ప్రతినిధి మార్చి 27(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి,ఐపీఎస్ నెలవారి నేర



సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం వేసవికాలం అయినందున ప్రజలు సెలవులపై వెళ్లే సమయంలో దొంగతనాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉన్నందున, సురక్షితమైన చర్యలు తీసుకొనే విధంగా ప్రజలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు




నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్ , డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రమేశ్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సీఐ ములుగు శంకర్, సిఐ వెంకటాపురం బి కుమార్, సిఐ పస్రా రవీందర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్సై జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 27, (సాక్ష్యం న్యూస్ ),
నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు . గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ (ఈ బి సి, ఈ డబ్ల్యూ ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం అనే పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకమునకు బీసీ,




ఎంబీసీ(సంచార జాతుల వారు బీసీ, ఫెడరేషన్ రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ,పూసల ,సగర, ఉప్పర, వాల్మీకి,బోయ, కుమ్మరి,శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ లింగాయత్ కులాలకు చెందిన వారు అర్హులని అన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి మరియు స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు టీజీఓబిఎంఎంఎస్ఎన్ఓడ బ్ల్యూ. సిజిజి.జిఓవి .ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ పథకమునకు దరఖాస్తులు చేసుకొనే అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000లు, పట్టణ ప్రాంతం వారికి రూ.2,00,000 లు ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ ఆటో, అప్పి ఆటోవారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని, దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, కులం, ఆదాయ దృవీకరణ పత్రములు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి వచ్చేనెల 5వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలోనూ, పట్టణ ప్రాంతం వారు అయితే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఈ పథకాల కింద సబ్సిడీ యూనిట్ విలువ రూ.50 వేల యూనిట్ కు 100శాతం సబ్సిడీ ఉంటుందని, రూ.50,001 నుండి లక్ష రూపాయల యూనిట్ కు 90 శాతం సబ్సిడీ, 10శాతం బ్యాంకు రుణము, రూ.1,00,001 నుండి 2 లక్షల యూనిట్ కు 80 శాతం సబ్సిడీ 20 శాతం బ్యాంకు రుణం, రూ.2,00,001 నుండి నాలుగు లక్షల యూనిట్ కు 70శాతం సబ్సిడీ 30 శాతం బ్యాంకు రుణం లభిస్తుందని, మైనర్ ఇరిగేషన్ యూనిట్ కు 100శాతం సబ్సిడీ ఉ ంటుందనీ అన్నారు. కావునా ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అభాగ్యుల ఆకలి తీరస్తున్న మన ఇంటి భోజనం

దేవరకొండ: మార్చ్ 27 (సాక్ష్యం)
దేవరకొండ మండల కేంద్రం డిండి రోడ్డు లో మన ఇంటి భోజనం హోటల్ లో డబ్బులు లేకున్నా పేద ధనిక అని భేదం లేకుండా



అభాగ్యుల ఆకలి తీరుస్తూన్న మన ఇంటి భోజనం హోటల్ లో వెజ్ నాన్ వెజ్ వంద రూపాయలకి తిన్నంత భోజనం డబ్బులు లేని పేదవారికి ఉచితంగా భోజనం అందిస్తున్నారు. హోటల్ యజమాని మాట్లాడుతూ దేవరకొండ కి వివిధ గ్రామాల నుంచి వివిధ పనుల మీద పేద ప్రజలు వస్తూ ఉంటారు. వాళ్లకి తినటానికి సరైన డబ్బులు ఉ ండవు. కావున వాళ్లకి తక్కువ ధరలు భోజనాలు ఏర్పాటు చేయాలని అనుకున్నాను మా సోదరుడు సహాయంతో లాభం లేకుండా పేద ప్రజలకు ఒక్క పూట భోజనం పెట్టిన చాలని మా కోరిక. అని అన్నారు.

## పలు గ్రామాలలో సిసి రోడ్ల శంకుస్థాపన

చిట్యాల మార్చి28(ప్రజా జ్యోతి):
చిట్యాల మండలం లో వెలిమినేడు, పిట్టంపల్లి,ఆరెగూడెం గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్



ప్రభుత్వం గ్రామల అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది ముఖ్యంగా ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడం ముందుకు సాగుతుందని ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందేలా ఈ ప్రభుత్వం కృతనిచ్చేయంతో పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,వెలిమినేడు గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి,అంతటి నర్సింహ్మ,పిశాటి భీష్మా రెడ్డి,ఏదుళ్ల అజిత్ రెడ్డి, లింగస్వామి,కాటం సత్తయ్య,చిర్రగోని శ్రీశైలం,ఏనుగు సుధాకర్ రెడ్డి,అంతటి రాజు, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి,నాతి స్వామి,పబ్బ గిరి ప్రసాద్,నాతి బిక్షమయ్య, అంశాల శ్రవణ్,గోలి మహేష్,గోలి నరేష్, బైకాని స్వామి,నాగంపల్లి కిషోర్, దశరథ,వెలిమినేడు ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ఆరెగూడెం ప్రధానోపాధ్యాయులు రేవతి, ఎంపీ ఓ సత్యనారాయణ,పంచాయతీ సెక్రెటరీ తాటికొండ లింగ స్వామి, ఆరెగూడెం సెక్రటరీ శారద తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### కోదాడ మాజీ కౌన్సిలర్లు డిమాండ్

### మంత్రి ఉత్తమ్ తో పాటు పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని విన్నపం

కోదాడ మార్చి 27 (సాక్ష్యం)
ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున మొట్టమొదటి మహిళ ఎమ్మెల్యేగా ఉ ంటూ, కోదాడ నియోజకవర్గని కంటికి రెప్పలా కాపాడుకుంటూ,ఎనలేని సేవలు చేస్తూ, అసెంబ్లీలో పేదల గొంతుగా గళం విప్పుతూ ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే ముఖ్య ఉద్దేశంగా పెట్టుకున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోదాడ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కోరారు..కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గం నుండి మహిళ ఎమ్మెల్యేగా పద్మావతి రెడ్డి ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి విస్తరణలు జరుపుతున్న నేపథ్యంలో కోదాడ ఎమ్మెల్యే కు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని మాజీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ కౌన్సిలర్లు కొల్ల ప్రసన్న కోటిరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, రాజు, షఫీ, కర్రీ సుబ్బారావు,




మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్, కైలాస్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం క్యాంప్ వెల్టూర్ గ్రామం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూరు గ్రామంలోమానవసేవయే మాధవసేవగా అదొక్కటే కాకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉ ంటున్నటువంటి మీడియా ఇప్పుడు ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని బిగ్ టీవీ అలాగే మన హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉ చిత మెగా వైద్య శిబిరం వెల్తుర్ గ్రామంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీసీ చెర్మెన్ గడిలా రాంరెడ్డి,సి ఐ మహేష్ గౌడ్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి గ్రామంలోని ప్రజలు ఈ ఉచిత క్యాంపుకు వచ్చి వారి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు కావలసిన షుగర్ టెస్ట్ బీపీ ఈసీజీ వంటి తదితర రోగాలను పరీక్షించి ఉచిత మందులను అందజేశారు. అనంతరం రోగులు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్మించిన బిగ్ టీవీ యజమాన్యానికి అలాగే మన ఆస్పత్రి డాక్టర్లకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు సత్యనారాయణ చాట్ల సిద్దన్న పాటిల్ నాయకులు నవీన్ యాదవ్ ప్రభు శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రి డైరెక్టర్ నేహా ముదిరాజ్ ప్రజాప్రతినిధులు మన హాస్పిటల్ వైద్య సిబ్బంది ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# ఆర్టిసి రీజినల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు

మల్కాజిగిరి, మార్చ్ 27(సాక్ష్యం న్యూస్):
మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి చాలా సార్లు ఆర్.టీ.సి సమస్యల పై వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది ఈ నెల 19వ తేదిన శాసనసభ సమావేశాల సందర్భంగా మరోసారి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మెరుగైన ఆర్.టీ.సి సేవలను అందించాలని కోరుతూ అవసరమైన చోట ఆర్.టీ.సి కొత్త బస్సు రూట్లను ప్రారంభించాలని, నిలిపివేసిన ఆర్.టీ.సి బస్సు రూట్లనూ పునరుద్ధరించాలని, అవసరమైన చోట్లలో కొత్త బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతిపత్రం అందజేసిన విషయం విధితమే. క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ఆర్.టీ.సి అధికారులు అన్ని శాఖ పరమైన సమీక్ష నిర్వహించి మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కు చెప్పడం జరిగింది. పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఆర్.టీ.సి సేవలను మెరుగుపరచాలని, మల్కాజిగిరి నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలే ఎక్కువగా ఉన్నారని, ప్రభుత్వ రవాణా సేవల పైనే ఆధారపడతరని, వీలయినంత త్వరగా సమస్యలన్నీ



పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించడం విధితమే. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో అవసరమైన రూట్లో లో ఆర్.టి.సి బస్సు సర్వీసుల ఏర్పాటు చేయాలని కోరుతూ పూర్తి వివరాలను రీజినల్ మేనేజర్ పవిత్ర కు అందజేసిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, సీనియర్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్, రాము యాదవ్, యాదగిరి గౌడ్ భాగ్యనంద్ రావు, సాయి గౌడ్, శరణ గిరి, రాజేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గంలో డాక్టర్ రామచంద్రనాయక్ అవకాశం కల్పించాలి

### మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఆవుల సురేష్ యాదవ్

సాక్ష్యం న్యూస్, మార్చి 27, దంతాలపల్లి ప్రతినిధి:
మండల కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఆవుల సురేష్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ నిరంతరం ప్రజల్లో ఉ ండే నాయకుడని వారుగత10 సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి గ్రామ గ్రామన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నాయకుడని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన నాయకుడని వారు మంత్రి పదవి వరిస్తే ప్రజల కష్టాలు దూరమవుతాయని అన్నారు.
నిత్యం యువతను ప్రోత్సహిస్తూ చదువుకున్న యువకులు రాజకీయాలకు రావాలి ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలనే ఉద్దేశంతో యువతకు ప్రాధాన్య ఇచ్చిన నాయకుడు 32 లక్షల మంది ఉన్న లంబాడ జాతికి న్యాయం జరగాలంటే నిత్యం జాతి ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలి తన వైద్య వృత్తిలో కూడా స్వయంగా పేదల కష్టాలను చూసి చలించి




వారి కష్టాలను తీర్చడానికి రాజకీయంగా అడుగుపెట్టి ప్రతిక్షణం వారికి అండగా నిలిచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అత్యధిక మెజార్టీగా గెలిచిన ప్రజా నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్,అత్యధిక గిరిజనులకు ఉన్న నియోజకవర్గ నుండి గెలిచిన ఎమ్మెల్యే కి మంత్రి పదవి ఇస్తే నేరుగా గిరిజనులకు ఇచ్చినట్టు అవుతుందని. విద్యా వైద్యం ఆర్థిక అన్ని రంగాల మీనా విశేష అవగాహన కలిగిన నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ వారికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం మల్లికార్జున కార్గేయ,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి లను రాష్ట్ర మంత్రి వర్గాన్ని కోరుకుంటున్నమన్నారు.

## ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

### హాస్పిటల్లో పరిశీలించిన డిఎంహెచ్ఓ

కోదాడ మార్చ్ 27 (సాక్ష్యం)
బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కోదాడలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. కోదాడ ప్రభుత్వ




వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ దశరథ్ నాయక్ తో కలిసి వైద్య శిబిరాన్ని పరిశీలించారు.. ఈ సందర్భంగా కోటచలం మాట్లాడుతూ... గర్భాశ యం, బ్రెస్ట్, లంగ్స్, జర్నశయం, సంబంధిత అవయవాలకు సోకే క్యాన్సర్ కు సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోరి, డాక్టర్ శ్రీరంగం లక్ష్మణ్, వైష్ణవి, హెడ్ నర్స్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో పూజలు, అన్నదానం

కోదాడ మార్చి 27 (సాక్ష్యం)
కోదాడ మండలంలో నల్లబండగూడెం గ్రామంలోని సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా పూజలు, అన్నదానం నిర్వహిం



చారు. అనంతగిరి మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, పద్మావతి కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. అల్సకాని శ్రీనివాసరావు, సుజాత, అన్వేష్ లు పులిహోర ప్రసాదానికి దాతలుగా వ్యవహరిం చారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, పూజారి సాయి శర్మ, పాలడుగు వెంకటేశ్వర్ రావు, బాలరాజు, అల్సకాని శరభేశ్వరరావు పాల్గొన్నారు.

## కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పాపిరెడ్డి

కోదాడ మార్చి 27 ( సాక్ష్యం)
కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోదాడ మండలం రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన అన్యం పాపిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా నిజామాబాదులో తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు హేమంతరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మహాసభలు జరిగాయని, ఈ సభల్లో తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు వివరించారు.



## కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

కోదాడ మార్చి 27 (సాక్ష్యం)
కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. స్కిల్ ఇంటెన్ కంపెనీలో 31 మంది సెలెక్ట్ అయినట్లు సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 5.2 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ తెలిపారు. ప్రాంగణ



ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అభినందించారు. కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను ఆరు నెలలు ఇంటెన్షిప్ పూర్తి చేసుకొని మంచి పొజిషన్కు వెళ్లాలని సలహా ఇచ్చారు మార్చి 2025 లో జరిగిన ఈ డ్రైవ్ లో 31 మంది సెలెక్ట్ అయినా ఏప్రిల్ 04 తారీఖున కంపెనీలో జాయిన్ అవ్వాలి అని కంపెనీ హెచ్ ఆర్ ఆఫర్ లెటర్స్ మెయిల్ ద్వారా పంపారు. ఈ ఎంపికలకు కృషిచేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ అజాజ్, ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

## డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ దంతాలపల్లి మండల నూతన కమిటీ

**.ఎన్నికల అధికారిగా డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్..బుదారపు శ్రీనివాస్**

.సాక్ష్యం న్యూస్ మార్చి 27 దంతాలపల్లి ప్రతినిధి:
దంతాలపల్లి మండల కేంద్రములో గురువారము నిర్వహించిన సమావేశంలో డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ దంతాల పెల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బుదారపు శ్రీనివాస్ పాల్గొని ఎన్నికలు నిర్వహించారు. ఇందులో దంతాలపల్లి మండల నూతన అధ్యక్షుడిగా జె.బాబుమనోహర్, ప్రధాన కార్యదర్శిగా బి.రామచంద్రు



లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్గా వి.నరేందర్, ఉ పాధ్యక్షులుగా సిహెచ్. సురేష్ బాబు, కార్యదర్శిగా ఎమ్.సునీత, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా రమేశ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశమునకు అతిథిగా డిటిఎఫ్ తొర్రూరు మండల శాఖ అధ్యక్షులు పులిపాటి తిరుమలేష్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గంబిమార్చ్ 27(సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో ఈరోజు పవిత్ర రంజాన్ ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు పండ్లను తినిపించి ఉపవాసం వీరమాంపజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల







సంజీవరెడ్డి ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ముస్లిం సోదరులు అందరూ ఎమ్మెల్యే గారినీ సన్మానించి ఇంత పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ కుమార్ శేట్కర్ మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు, రాకేష్ శేట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మరియు ఆనంద్ స్వరూప షేట్కర్ మాజీ మున్సిపల్ చైర్మన్,దారం శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, తాహెర్ మండల అధ్యక్షులు, ముంతాజ్ సెట్ మాజీ ఎంపిటిసి, మొయినుద్దీన్, షారుకన్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ ముస్లిం పెద్దలు మరియు యువకులు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 27)
మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి నయీమ్ ప్రారంభించారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బాటసారులు, ప్రజల దాహార్తి తీర్చడానికి




చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నయీమ్ పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ గ్రామ పంచాయతీ సిబ్బంది లు అరవింద్, విజయ రావ్, నాగేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సేవలాల్ జగదాంబ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 5111/- లు శ్రీ గురు పీఠం గుడి నిర్మాణానికై విరాళం !

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
శివంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సాయిబాబా దత్తాత్రేయుడి గుడి నిర్మాణానికి తమ వంతు సహాయంగా శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ శంకర్ తండా అధ్యక్షులు మాలోత్ బాలు నాయక్, ఉపాధ్యక్షులు జైల్ సింగ్, ప్రధాన కార్యదర్శి దశరథ్ కోశాధికారి బానోత్ విట్టల్ సహాధికారి పాతులోత్ రవి సహకారంతో 5111/- విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్ద గోని శివకుమార్ గౌడ్ శ్రీ సేవాలాల్ జగదంబ ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు .

## రామచంద్రనాయక్ కు మంత్రిగా అవకాశం కల్పించాలి

### మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 సాక్ష్యం న్యూస్



లంబాడి సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో తమ లంబాడ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కోరుకుంటున్నాము,రాష్ట్రంలో 32 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాల్సిందే,త్వరలో మంత్రి మండలి విస్తరణ జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గత అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల పైచిలుకు మెజారిటీ తో గెలుపొంది నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతూ ఆనతి కాలంలోనే నియోజక వర్గ ప్రజలతో పాటు జిల్లా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. గడచిన బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ జిల్లా అన్నిరంగాల్లో వెనుకబాటుకు గురైంది కావున సీఎం రేవంత్ రెడ్డి యువకుడైన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని, పార్టీ అధిష్టానాన్ని కోరారు.

## జాతీయ సమైక్యతతోనే ప్రపంచశాంతి, జాతీయ సమైక్యత

### జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 సాక్షి న్యూస్ :
హిందూ ముస్లిం భాయి భాయి అంటూ, తహసీల్దార్ కార్యాలయ ప్రాంతంలోని మసీదులో ముస్లిం సోదరులకు రాఖీలు కట్టి మతసామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్ల వితరణ




ఒక మనిషికి ఇంకో మనిషి రక్షణ గా తోడుండాలని, ప్రతి మతం ఇంకో మతాన్ని గౌరవించుకోవాలని తెలియజేస్తూ ప్రపంచ శాంతి లక్ష్యంగా రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని జాతీయ సమైక్యత సంఘటన్ ఆధ్వర్యంలో గురు వారం నాడు సంఘటన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ మతసామరస్య రక్షాబంధన్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ అశోక్ మాట్లాడుతూ 2015లో మాజీ రాష్ట్రపతి, మహారాష్ట్రలోని జల్గాం నివాసి ప్రతిభా దేవి సింగ్ పాటిల్ ప్రారంభించిన జాతీయ సమైక్యత సంఘటన్ సంస్థ ప్రతి సంవత్సరం వివిధ కులమతాల పండుగల సందర్భంలో ఒక మతానికి ఇంకో మతం రక్షణ అనే నినాదంతో మతసామరస్య రక్షాబంధన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత షేక్ సుభాని, ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ జిల్లా నాయకులు మహమ్మద్ వహీద్, అమీర్, షేక్ మహబూబ్, జాకీర్, భాష, ఇమాంపాషా, నయీమ్, అక్బర్, హుస్సేన్, జానీ మియా లతోపాటు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పరికిపండ్ల సహజ తదితరులు పాల్గొన్నారు

## గిరిజనుల హక్కుల సాధనకై చలో మానుకోట ను విజయవంతం చేయండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 27 సాక్ష్యం న్యూస్:
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మరిపెడ ఎటువంటి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. అదేవిధంగా లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గెలిచిన లంబాడి ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విధానంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవుట్సోర్సింగ్



మండలంలోని మాకుల్ తండా లో జరిగిన సమావేశంలో ఈనెల 29 న మానుకోటలో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే చలో మానుకోట సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం గల జనాభా కలిగి ఉన్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనులు అందరూ గంపగుత్తగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు సంబంధించిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని, గిరిజనుల అభివృద్ధి కోసం 350 కోట్లు కేటాయించారు కానీ ఇప్పటివరకు సామాజిక వర్గం ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీల మాతృభాషా ఆయన గోర్ బోలి ను గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12 శాతం, కేంద్రంలో 14 శాతం వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. కుల వర్గీకరణలో క్రీమీలేయర్ ను పాటించి రిజర్వేషన్లను జీరో చేసే కుట్రను విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి తండాల, గూడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100% అమలు చేయాలని అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే ప్రతి జిల్లాలలో మైదాన ప్రాంత ఐటిడిఏ లను ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియం ను ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో లంబాడీల కోసం కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని కోరారు. గురుకులాలు, ఆశ్రమ హాస్టల్ లలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో భూక్య బాలాజీ నాయక్ ,హాతిరం నాయక్ ,ప్రకాష్ నాయక్ రవి నాయక్ ,బాల నాయక్ ,నరేష్ నాయక్ ఉజ్వల్ నాయక్, సామ్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, సీతారాం , తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య అతిథిగా సింగపూర్‌లోని NUS ప్రొఫెసర్ సీరాం రామకృష్ణ,

హైదరాబాద్(సాక్ష్యం):
గౌరవ అతిథులు చెన్నైలోని సాలిడ్ ప్రో ఇంజనీరింగ్ సపోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ గిరిధర్ రాజు మరియు ఇటలీలోని కాగ్లియారి విశ్వవిద్యాలయం డాక్టర్ ఫ్లేవియో స్టోచినో ముఖ్య ఉపన్యాసాలు ఇచ్చి కాన్ఫరెన్స్ సావనీర్‌ను విడుదల చేశారు.



నిపుణులు డాక్టర్ అనిష్ ఖాన్, కెఎ విశ్వవిద్యాలయం, సౌధి అరేబియా,డాక్టర్ రాఘవనాథం షణ్ముగం, ఫెయిర్‌మౌంట్ విశ్వవిద్యాలయం, యుఎస్ఎ, మార్తా సాకోన్, కోస్టాంటినో కార్లో మాస్టినో మరియు సంతోష్ పరమశివం, యుఓసి, ఇటలీ, హెచ్.ఎ.ఎ. అజీనా, ఆర్.ఎ. ఇలియాస్, ఎం. మలేషియాలోని టెక్నాలజీస్ విశ్వవిద్యాలయం నుండి Z. దైబిడిన్, M.Y. యాహ్యా మరియు లిన్ ఫెంగ్, అర్నాస్ మజుందార్, UOC, ఇటలీ, డాక్టర్ వినీత్ అనియ, ICT, హైదరాబాద్, డాక్టర్ గోపీనాథ్ మువ్వల్లాండ్, IIT, హైద్, Mr. S. మోహన్, RCI డిజిటల్ సొల్యూషన్ చెన్నై మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు.
స్కూల్ ఆఫ్ మెకానికల్, ఏరో, ఆటో & సివిల్ ఇంజనీరింగ్ నుండి అన్ని సిబ్బంది ఈ కార్యక్రమాలను చక్కగా నిర్వహించారు. హోడ్ డాక్టర్ M. ఆడమ్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## మెకానికల్ అంతర్జాతీయ సమావేశం

హైదరాబాద్(సాక్ష్యం):
USA, ఇటలీ, సౌదీ అరేబియా, మలేషియా, నిపుణులు పాల్గొన్నారు. శ్రీవిల్లిపుత్తూరు, కలసలింగం విశ్వవిద్యాలయం, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, ఇటలీలోని కాగ్లియారి విశ్వవిద్యాలయం మరియు మలేషియాలోని టెక్నాలజీస్ విశ్వవిద్యాలయంతో కలిసి, "సుస్థిర అభివృద్ధిలో అధునాతన పదార్థాలు, తయారీ మరియు పరిశ్రమ 4.0" (INSDAM 2025) పై ANRF స్పాన్సర్ చేసిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది. ఛాన్సలర్ డాక్టర్ కె. శ్రీధరన్ అధ్యక్షత వహించారు మరియు ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. శశి ఆనంద్ ఈ సదస్సును ప్రారంభించారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్. నారాయణన్ మరియు రిజిస్ట్రార్ డాక్టర్ వి. వాసుదేవన్ అభినందించారు.డీన్ డాక్టర్ వి. ఆరుముగప్రభు అందరినీ స్వాగతించారు.డాక్టర్ టి. సెంథిల్ ముత్తు కుమార్ ఈ సదస్సు గురించి వివరించారు మరియు 180 పరిశోధనా పత్రాలు స్వీకరించబడ్డాయని మరియు ప్రపంచవ్యాప్తంగా 15 మంది నిపుణులు ముఖ్య ప్రసంగాల కోసం వచ్చారని చెప్పారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ లు పట్టివేత

సాక్ష్యం (పాపన్నపేట మార్చి 27):



పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామ శివారులోనీ మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తదుపరి చర్యలు రెవెన్యూ అధికారులు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. మండలంలో మంజీరా నది నుండి, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎరిక్షణ్ నాయకత్వంలో " సైకిల్ " గాలి తుస్ ..?

**సత్తా చూపలేక..ముఖం చూపలేక..?**
**ఎర్రగొండపాలెం కో ఆప్షన్ వైసీపీ కైవసం..!**
**త్రిపురాంతకం ఎంపీపీ వైసీపీ కైవసం..!**
**పుల్లలచెరువు ఉప ఎంపీపీ వైసీపీ కైవసం..!**
**ఒక్కొక్క మండల స్థాయి నేతల చేతుల్లో ఒక్కొక్క ఎంపిటిసి లేకపాయే..?**
**పాండవుల వేషధారణలో రణరంగంలోకి దిగి కౌరవులు ఓటమిపాలాయే..?**
**తెదేపా మండల స్థాయిలలో పూర్తిగా లోపించిన నాయకత్వం..?**
**బాధ్యత రహితంగా వ్యవహరించిన ఎర్రగొండపాలెం ఇంచార్జి " గూడూరి "..!**
**గురువారం నాడు కనీసం పార్టీ కార్యాలయంలో కనిపించని " ఇంచార్జి "..?**
**ఓటమిని ముందుగానే అంగీకరించడమా..?**
**లేదా లాభానికి అమ్ముడుపోవడమా..?**
**తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెంలో చతికెల పడ్డట్టేనా..?**

**ఆవగింజంతైన నాయకత్వం చూపించని అధికార పార్టీకీ అధికారం ఎందుకు..?**

బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం :
ప్రకాశంజిల్లాలో రెండవ పులివెందులుగా ఖ్యాతి గడించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా



తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ అధికార పార్టీ హవా చూపలేక,సరైన గెలుపుపంథా లేక, నైతిక విలువలతో కూడిన నాయకత్వం లేక గురువారం నాడు జరిగిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో మండల కో ఆప్షన్ పదవి యథావిధిగా వైసిపి కైవసం చేసుకోవడం మరియు పుల్లలచెరువు మండలంలోను మండల ఉపాధ్యక్ష పదవి వైసిపికి కైవసం,ఆఖరికి త్రిపురాంతకం మండలం మండల అధ్యక్ష పదవి కూడా వైసిపి చేజిక్కించుకోవడం పట్ల తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెం ఇన్చార్జి ఎరిక్షన్ ఒంటెద్దు తోకడాలతో తన నాయకత్వంలో మరో ఘోర ఓటమి చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంది.రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ బుల్డోజర్ స్పీడ్ తో సూపర్ సిక్స్ పథకాలతో మెరుపు వేగంతో ముందుకు సాగుతుంటే,ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మాత్రం అస్సలు కనీస అధికార దర్పం కూడా ప్రదర్శించలేక చతికెల పడిపోవడంతో తెదేపాకు ఎంతో అవమానకరం.ఈ యొక్క తెదేపా ఓటమికీ పలు కారణాలు విశ్లేషిస్తే...! ప్రతి మండలానికి తెదేపాలో కచ్చితంగా 10 మంది చొప్పున మండల నాయకులు ఉన్నప్పటికీ,ఈ యొక్క నాయకుల వెంట నమ్మకంగా నడిచేటువంటి ఒక్కొక్క ఎంపిటిసి కూడా లేకపోవడమే ఈ ఓటమికి గల ప్రధాన కారణం.అంతేకాకుండా నియోజకవర్గ బాధ్యులు నాటి నుండి నేటి వరకు ప్రతి విషయం పై పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యత కల్పించకుండా,తాన స్వా ప్రయోజనాలకే ప్రతిక్షణం పరితపించడం పట్ల ప్రతి మండల స్థాయిలో పూర్తిగా



సమర్థవంతమైన నాయకత్వం లేకపోవడమే నేడు ఈ ఓటమికి గల రెండో కారణం. తదుపరి తెదేపా పార్టీ క్యాడర్లో ఫోటోలకు ఫోజులిచ్చి,ఈ ఫోటోలను రాష్ట్రస్థాయి తెదేపా నాయకత్వానికి దగ్గరికి చేర్చడంలో (ప్రీ ఫైనల్ )ఎరిక్షణ్ సఫలీకృతమయ్యారే తప్ప పబ్లిక్ పరీక్షల్లో ప్రయోగపూర్వకంగా సంపూర్ణంగా విఫలమయ్యారు అనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు.ఎందుకంటే ఇదే నియోజకవర్గంలో వైకాపా అసెంబ్లీ అభ్యర్థిగా కేవలం మూడు నెలల ముందే డిక్లర్ చేయించుకొని పార్టీ క్యాడర్ను ప్రతి గ్రామంలోకిసుడిగాలి పర్యటనలతో చుట్టూ ముట్టి రేసులో వైకాపా జెండా విజయకేతనం ఎగరవేసి,నాటినుండి నేటి వరకు నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ,చేతిలో అధికార పార్టీ అనుకూలత లేకపోయినప్పటికీ అలుపెరగక ప్రజా సమస్యల పై నిత్యం పోరాడుతూ ప్రజలలోదృఢమైన నమ్మకాన్ని,క్యాడర్లో జోష్ నింపుతూ నేడు అధికారం పార్టీనే మెడలు వంచి మరి తన ప్రతిపక్ష పార్టీ జెండాను ఎగరవేయడం తాటిపర్తికే సాధ్యమైంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు అంటూ సామాజిక మేధావులు అభిప్రాయ పడుతున్నారు.మరి ఎరిక్షన్ ఒంటెద్దు పోకడలతో,నియంత వలె తన వైఖరితో నాటినుండి తేదేపా సీనియర్ నాయకులను విడనాడుతూ, ప్రజాసంక్షేమం, ప్రజల అభివృద్ధి పట్ల అంకితభావం కోల్పోవడంతో మరోసారి గూడూరి నాయకత్వం ఘోర ఓటమికి గురికావడం జరిగింది.ప్రతి పనికి కలెక్షన్ కి ప్రాధాన్యత ఇస్తే అది వ్యాపారం అవుతుందే తప్ప.. స్వచ్ఛమైన,నైతిక విలువలు కలిగిన రాజకీయం ఎన్నటికీ కానీ కాదు అనే విషయాన్ని నేటికైనా గ్రహించి అంతఃకరణ శుద్ధితో ప్రజా సంక్షేమమే తన సంక్షేమంగా భావిస్తూ,ప్రజా అభివృద్ధి తన అభివృద్ధిగా మార్పు చెందుతే తప్ప..రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కీ మూడవసారి ఇలాంటి ఘోర అవమానాలతో కూడిన ఓటమి భయం నుండి తప్పించుకునే అవకాశం లేకపోలేదు అంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రికవరీ చేసిన పోలీసులు

## 1930కి డయల్ చేయడంతో డబ్బు తిరిగొచ్చేలా చేసిన పోలీసులు

సాక్ష్యం న్యూస్ మార్చి 27 దంతాలపల్లి ప్రతినిధి

నర్సింహులపేట మండలానికి చెందిన ఎస్బిఐ మినీ బ్యాంక్ నిర్వాహకుడు గుగులోతు రమేష్ నుంచి రూ 80 వేల రూపాయలు సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ 1930, పోలీసులకు ఫిర్యాదు చేశాడు వారు వెంటనే దర్యాప్తు ప్రారంభించి సైబర్ నేరగాళ్ల ఖాతాలను స్తంభింపజేసి సాంకేతిక ఆధారాల ద్వారా సైబర్ నేరస్థులు డబ్బును ఏ ఖాతాలకు మళ్లించారో గుర్తించి ఆ ఖాతాలను ఫ్రీజ్‌చేసి డబ్బును రికవరీ చేశారు. లీగల్ ప్రొసీడింగ్స్ పూర్తి చేసి నగదును బాధితుని ఖాతాల్లో జమ చేశారు. ఈ ఆధునిక సమాజంలో రోజురోజుకీ సైబర్ మోసగాళ్ళు పెరిగిపోతున్నారు. ఇన్నాళ్లు ఇలాంటి వారిని గుర్తించడం కఠినంగానే ఉండేది కానీ వారితో పాటు పోలీసులు కూడా కొత్త పంథాలను ఎంచుకోవడంతో ఇలాంటి దాడులకు పాల్పడేవారిని సులభంగా గుర్తించి వారి నుంచి సొమ్మును దాదాపుగా రికవరీ చేస్తున్నారు. ఇదే తరహా మండల కేంద్రంలో రమేష్ అనే వ్యక్తి మూడు నెలల క్రితం సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి 80 వెలరూపాయల డబ్బులు మోసపోయానని తెలుసుకున్న ఆ వ్యక్తి 1930కి డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై నర్సింహులపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని ముందుగా నిందితుల బ్యాంక్ ఖాతాలను నిలుపుదల చేయించారు. అనంతరం బాధితుడు పోగొట్టుకున్న డబ్బు వివరాలు తెలుసుకొని అతనికి అందేలా చేశారు.పోగుట్టుకున్న డబ్బును రికవరీ చేసి అప్పగించిన పోలీసులకు ఎస్బిఐ మినీ బ్యాంక్ నిర్వాహకుడు గుగులోతు రమేష్ పోలీస్ స్టేషన్కు వచ్చి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా ఎస్ఐ మాలోత్ సురేష్ మాట్లాడుతూ.. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతుల్లో డబ్బులు పోగుట్టుకున్నట్లయితే సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల



నేరగాళ్ల ఖాతాను సీజ్ చేసి డబ్బును రికవరీ చేయవచవచ్చునని ఆలస్యం చేయకుండా 1930కి డయల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి వారు పంపిన లింకులు తెరచి మోసాలకు బాధితులు కాకూడదని సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# మెదక్ బార్ అధ్యక్షులుగా మర్కంటి రాములు విజయం

సాక్ష్యం (మెదక్ ప్రతినిది మార్చ్ 27)

మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది మర్కంటి రాములు ఘన విజయం సాధించారు. ఉదయం నుంచి జరిగిన



పోలింగ్‌లో మొత్తం 90 మంది న్యాయవాదులుండగా 87 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మర్కంటి రాములుకు 49 ఓట్లు, షేక్ ఫజల్ అహ్మద్‌కు 37 ఓట్లు వచ్చాయి. నోటాకు 1 ఓటు రాగా.. రాములు 12 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని ఎన్నికల అధికారి శిరిగా ప్రభాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా రాములుకు గెలుపు ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్, ఫజల్ అహ్మద్ ఇతర న్యాయవాదులున్నారు. రాములును సన్మానించి అభినందించారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉపాధ్యక్షులుగా ఆకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శిరిగా కారుణాకర్, లైబ్రరీ కార్యదర్శిగా నర్సింలు, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శిగా అశ్విన్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్ గౌడ్, సాయి కుమార్, మంజుల, నాగరాజు, జీవన్ రావు ఎన్నికయ్యారని ప్రభాకర్ ప్రకటించారు.

# సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

ములుగు ప్రతినిధి మార్చి 27(సాక్ష్యం న్యూస్)

ఈనెల 24న సోమవారం తెల్లవారుజామున ప్రవీణ్ పగడాల దేవుని సేవకులు తెలంగాణ ఆంధ్ర తెలుగు రాష్ట్రాల్లో ఏసుక్రీస్తు వారి పరిచర్యలో వాడబడుతున్న గొప్ప దైవజనులు ఉదయకాల సమయంలో అనుమానాస్పదంగా మృతి చెందడం జరిగింది ఈ మృతి పట్ల క్రైస్తవ




సంఘాలు క్రైస్తవ సేవకులు మేధావులు ఈ మృతి పట్ల సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలిని డిమాండ్ చేశారు.

ప్రవీణ్ పగడాల కొవ్వూరు రాజమండ్రి మార్గమధ్యలో రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ మీద వెళుతూ ఉంటే పథకం ప్రకారం అతన్ని హత్య చేశారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఆయన మరణం అసాధారణం కాదని ప్రమాదవశాత్తు బుల్లెట్ మీద యాక్సిడెంట్ జరగలేదని హత్య చేశారని అనుమానాలు ఉన్నందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించి ఆయన కుటుంబానికి క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలని మంగపేట మండల పాస్టర్స్ కమిటీ అధ్యక్షుడు పైడిపల్లి ఎలేషా మరియు ఉపాధ్యక్షులు తిమోతి సెక్రటరీ నాలిదాస్ ట్రెజరరీ వేర్పుల దేవరాజ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గం లో సమస్యలను పరిష్కరించాలి: పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 27 ,(సాక్ష్యం న్యూస్ )

పినపాక నియోజకవర్గం సమస్యలను పరిష్కరించాలని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు శాసనసభలో చర్చించారు .గురువారం హైదరాబాదులోని శాసనసభలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో సాగునీటి ప్రాధాన్యతను గుర్తిస్తూ, మణుగూరు, పినపాక మండలాల్లో సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలనీ ప్రశ్నను లేవనెత్తారు. పక్కనే గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ, సాగునీటి లభ్యత తక్కువగా ఉ ందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా, బయ్యారం, చింతలబయ్యారం, భూపతిరావుపేట, అన్నారం గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెదవాగు, ఐలాపురం, పొట్లపల్లి గ్రామాల్లోనూ పథకాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



### కరకగూడెం, అల్లపల్లి, గుండాల సమస్యలు..


కరకగూడెం మండలంలో పుల్లతోగు, పడిగాపురం, రేగళ్ల గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలు అవసరమన్నారు. అల్లపల్లి, గుండాల మండలాల్లో వర్షాధార సాగుకే రైతులు ఆధారపడుతున్న కారణంగా అక్కడ సాగునీటి వనరులు 70 శాతం వరకు తక్కువగా ఉన్నాయని వివరించారు. కిన్నెరసాని, జల్లేరు, మల్లన్న, 7 మెలకల వాగులపై ఎత్తిపోతల పథకాలు అవసరమని స్పష్టం చేశారు. వరద ముంపు నివారణకు చర్యలు చేపట్టాలి. గత ఆగస్టులో మణుగూరు మండలంలో కురిసిన భారీ వర్షాల వల్ల 2000 కుటుంబాలు వరద ముంపునకు గురయ్యాయని తెలిపారు. కట్టువాగు, మోట్ల వాగు, కోడిపుంజుల వాగుల్లో శిల్టు నిండిపోయి వరద ముంపుకు కారణమవుతున్నాయని, శిల్టును తొలగించి రీటైనింగ్ వాల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ అంశాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని, పినపాక నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రహదారులపై లారీలను పార్కింగ్ చేయవద్దు

## డీఎస్పీ రవీందర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 27 ,(సాక్ష్యం న్యూస్ ),

రహదారులపై లారీలను పార్కింగ్ చేయవద్దని డిఎస్పి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మణుగూరు డిఎస్పి కార్యాలయంలో ట్రాఫిక్ విషయంపై బి టి పి ఎస్ కోల్ ట్రాన్స్పోర్ట్ ఆర్ఐ ,సింగరేణి సంస్థ నుండి ఎస్ఓ , గోల్డ్ ట్రాన్స్పోర్ట్ చేస్తున్న లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్, మెంబర్స్ తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి టి పి ఎస్ గేట్ నుండి 400 మీటర్ల వరకు ఇరువైపులా రోడ్డుకి లారీలు పార్కింగ్ చేయకుండా వారికి ప్రత్యేకంగా ఒక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు . బీటీపీఎస్ వారు దానికి అంగీకరించి రోడ్డుమీద పార్కింగ్ చేయకుండా రోడ్డుకి ఇరువైపులా 400 మీటర్ల వరకు ప్రత్యేకంగా వాహనాలు నింపుకోవడానికి పార్కింగ్ సదుపాయాన్ని కల్పిస్తామని తెలిపారు. లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ వాళ్లకు రాజుపేట క్రాస్ రోడ్ వద్ద నుండి సింగరేణి బొగ్గు లారీలకు అడ్డుగా ఏర్పడకుండా అపార్కింగ్ చేయవద్దని వారికి సూచించిన పార్కింగ్ ప్లేస్ లోనే వాహనాలని పార్కింగ్ చేయాలని రోడ్డుమీద ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను పార్కింగ్ చేయరాదని తెలిపారు. ఒకవేళ పార్కింగ్ చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను సరైన రీతిలో వెళ్లేలా చూడాలని లారీ అసోసియేషన్ మెంబర్స్ కు వివరించారు. ప్రస్తుతం మణుగూరులో ఇసుక రీచ్ లో నుండి నిత్యం చాలా లారీలు వెళ్తుంటాయి కావునా ప్రజలకు, వాహనాలకు ఇబ్బంది కలగకుండా లారీలను రోడ్డు మీద పార్కింగ్ చేయవద్దని , తప్పనిసరిగా పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ ఎస్ ఓ , బి టి పి ఎస్ కోల్ ట్రాన్స్పోర్ట్ డి నాయుడు , లారీ అసోసియేషన్ 14 టైర్స్ ,12 టైర్స్ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.




# కుంజ రామన్న యాది సభ

## స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు

ములుగు ప్రతినిధి మార్చి 28(సాక్ష్యం న్యూస్):

ఆదివాసి మా ఊళ్లో మా రాజ్యం అని నినాధించి ఆదివాసీ బిడ్డల / ఆదివాసీ తరాల భవిష్యత్ కోసం జల్ – జంగిల్ – జమీన్, ఉ ద్యమ స్ఫూర్తితో తుపాకి పట్టి పోరు బాటలో నడిచి అమరులైన ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, మహిళ సంక్షేమ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క



భర్త గారైన కామ్రేడ్ కుంజ రామన్న 20 వ వర్ధంతి యాది సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడం దెబ్బరాష్ట్ర అధ్యక్షులు వట్ట%శీ% ఉపేందర్ ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణఆదివాసి, ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్ నాయకులు నరసయ్య. స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలి

## యూనివర్సిటీ శాస్త్రవేత్త రవీందర్ వెల్లడి

ములుగు ప్రతినిధి మార్చి 27(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా లోని రైతులు పి వి నర్సింహా రావు వెటర్నరీ




యూనివర్సిటీ మత్స్య పరిశోధన కేంద్రం ములుగు జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైరా నల్గొండ సూర్యాపేట మునుగోడు ప్రాంతం లలో చేపల పెంపకం గురించి యూనివర్సిటీ శాస్త్రవేత్త రవీందర్ క్షేత్ర పర్యటన లో మత్స్య కారులకు రైతులకు వివిధ రకాల పెంపకం గురించి అవగాహన కల్పించారు విదేశాలలో పాటించే రీ సైక్లింగ్ ఆక్వా సిస్టమ్ పెంపకం గురించి వివిధ రకాల చేప పిల్లల ఉత్పత్తి పేపకం కొర్ర మీను పిల్లలు ఉత్పత్తి రైతు ల వ్యవసాయం క్షేత్రం లోని చెరువులు గురించి వివరించారు రైతులు లాభసటిగా ఆధునిక పద్ధతులు పాటించలి అని కోరారు ఈ కార్యక్రమం లో సిద్ధబోయిన సురేందర్, చేర్ప రవీందర్, చర్ప చంద్ర శేకర్, వజ్జ నరేందర్, యాళం విక్రమ్,పాయం నవీన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

## హాస్పిటల్లో పరిశీలించిన డిఎంహెచ్ఓ

కోదాడ మార్చ్ 27 (సాక్ష్యం)

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కోదాడలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్ఓ కోటాచలం




అన్నారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపరిటెంట్ డాక్టర్ దశరథ్ నాయక్ తో కలిసి వైద్య శిబిరాన్ని పరిశీలించారు.. ఈ సందర్భంగా కోటచలం మాట్లాడుతూ... గర్భాశయం, బ్రెస్ట్, లంగ్స్, జర్నశయం, సంబంధిత అవయవాలకు సోకే క్యాన్సర్ కు సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోరి, డాక్టర్ శ్రీరంగం లక్ష్మణ్, వైష్ణవి, హెడ్ నర్స్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో పూజలు, అన్నదానం

కోదాడ మార్చ్ 27 (సాక్ష్యం)

కోదాడ మండలంలో నల్లబండగూడెం గ్రామంలోని సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా పూజలు, అన్నదానం నిర్వహించారు. అనంతగిరి మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, పద్మావతి కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. అల్సకాని శ్రీనివాసరావు, సుజాత, అన్వేష్ లు పులిహోర ప్రసాదానికి దాతలుగా వ్యవహరించారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, పూజారి సాయి శర్మ, పాలడుగు వెంకటేశ్వర్ రావు, బాలరాజు, అల్సకాని శరభేశ్వరరావు పాల్గొన్నారు.



# పలు గ్రామాలలో సిసి రోడ్ల శంకుస్థాపన

చిట్యాల మార్చి28(ప్రజా జ్యోతి):

చిట్యాల మండలం లో వెలిమినేడు, పిట్టంపల్లి,ఆరెగూడెం గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామల అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది ముఖ్యంగా ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడం ముందుకు సాగుతుందని ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందేలా ఈ ప్రభుత్వం కృతనిచ్చేయంతో పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న,



సింగిల్ విండో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,వెలిమినేడు గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి,అంతటి నర్సింహ్మ,పిశాటి భీష్మా రెడ్డి,ఏదుళ్ల అజిత్ రెడ్డి, లింగస్వామి,కాటం సత్తయ్య,చిర్రగోని శ్రీశైలం,ఏనుగు సుధాకర్ రెడ్డి,అంతటి రాజు, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి,నాతి స్వామి,పబ్బు గిరి ప్రసాద్,నాతి బిక్షమయ్య, అంశాల శ్రవణ్,గోలి మహేష్,గోలి నరేష్, బైకాని స్వామి,నాగంపల్లి కిషోర్, దశరథ,వెలిమినేడు ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ఆరెగూడెం ప్రధానోపాధ్యాయులు రేవతి, ఎంపీ ఓ సత్యనారాయణ,పంచాయతీ సెక్రటరీ తాటికొండ లింగ స్వామి, ఆరెగూడెం సెక్రటరీ శారద తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పాపిరెడ్డి

కోదాడ మార్చి 27 ( సాక్ష్యం)

కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోదాడ మండలం రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన అన్యం పాపిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా నిజామాబాదులో తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు హేమంతరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మహాసభలు జరిగాయని, ఈ సభల్లో తనను రాష్ట్ర ఉ పాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు వివరించారు.



# అభాగ్యుల ఆకలి తీరస్తున్న మన ఇంటి భోజనం

దేవరకొండ: మార్చ్ 27 (సాక్ష్యం)

దేవరకొండ మండల కేంద్రం డిండి రోడ్డు లో మన ఇంటి భోజనం హొటల్ లో డబ్బులు లేకున్నా పేద ధనిక అని భేదం లేకుండా అభాగ్యుల ఆకలి తీరుస్తూన్న మన ఇంటి భోజనం హొటల్ లో వెజ్ నాన్ వెజ్ వంద రూపాయలకి తిన్నంత భోజనం డబ్బులు లేని పేదవారికి ఉచితంగా భోజనం అందిస్తున్నారు. హొటల్ యజమాని మాట్లాడుతూ దేవరకొండ కి వివిధ గ్రామాల నుంచి వివిధ పనుల మీద పేద ప్రజలు వస్తూ ఉంటారు. వాళ్లకి తినటానికి సరైన డబ్బులు ఉండవు. కావున వాళ్లకి తక్కువ ధరలు భోజనాలు ఏర్పాటు చేయాలని అనుకున్నాను మా సోదరుడు సహాయంతో లాభం లేకుండా పేద ప్రజలకు ఒక్క పూట భోజనం పెట్టిన చాలని మా కోరిక.అని అన్నారు.



# కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## కోదాడ మాజీ కౌన్సిలర్లు డిమాండ్

## మంత్రి ఉత్తమ్ తో పాటు పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని విన్నపం

కోదాడ మార్చి 27 (సాక్ష్యం) ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున మొట్టమొదటి మహిళ ఎమ్మెల్యేగా ఉంటూ, కోదాడ నియోజకవర్గని కంటికి రెప్పలా కాపాడుకుంటూ,ఎనలేని సేవలు చేస్తూ, అసెంబ్లీలో పేదల గొంతుగా గళం విప్పుతూ ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే ముఖ్య ఉద్దేశంగా పెట్టుకున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోదాడ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కోరారు..కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గం నుండి మహిళ ఎమ్మెల్యేగా పద్మావతి రెడ్డి ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి విస్తరణలు జరుపుతున్న నేపథ్యంలో కోదాడ ఎమ్మెల్యే కు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని మాజీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కొల్ల ప్రసన్న కోటిరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, రాజు, షఫీ, కర్రీ సుబ్బారావు, షాబుద్దీన్, కైలాస్ స్వామి, తదితరులు పాల్గొన్నారు..




# కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

కోదాడ మార్చి 27 (సాక్ష్యం)
కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. స్కిల్ ఇంటెన్



కంపెనీలో 31 మంది సెలెక్ట్ అయినట్లు సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 5.2 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అభినందించారు. కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను ఆరు నెలలు ఇంటెన్షిప్ పూర్తి చేసుకొని మంచి పొజిషన్కు వెళ్లాలని సలహా ఇచ్చారు మార్చి 2025 లో జరిగిన ఈ డ్రైవ్ లో 31 మంది సెలెక్ట్ అయినా ఏప్రిల్ 04 తారీఖున కంపెనీలో జాయిన్ అవ్వాలి అని కంపెనీ హెచ్ ఆర్ ఆఫర్ లెటర్స్ మెయిల్ ద్వారా పంపారు. ఈ ఎంపికలకు కృషిచేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ అజాజ్, ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

# శెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ప్రారంభించిన స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎం.డి జబ్బర్

కోదాడ మార్చి 27 (సాక్ష్యం)
ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతికలుగా నిలుస్తాయని స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎం.డి జబ్బర్ అన్నారు. గురువారం



కోదాడ పట్టణంలోని 26 వార్డు రోశమ్మ గారి వీధిలో శెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐక్యతకు సోదర భావానికి రవికుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. ఉపవాస దీక్షకుల దీవెనలు ప్రజలందరికీ ఉంటాయన్నారు. దానధర్మాలకు రంజాన్ మాసం ప్రతీక అన్నారు. పవిత్ర రంజాన్ మాసం ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్తార్ విందు నిర్వాహకులు శెట్టి రవికుమార్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు అంజయ్య నాయకులు పందితిరపయ్య, దొంగరి శీను స్థానిక వార్డు మైనార్టీ నాయకులు, రవికుమార్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణం క్రైస్తవ లోకానికి తీరనిలోటు

కోదాడ మార్చి 26 (సాక్ష్యం)
కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామంలో ఎస్సీ కాలనీలో మూడు




సంఘస్తులు పాస్టర్లు అధిక సంఖ్యలో శాంతియుత కొవ్వొతులతో ర్యాలీ చేపట్టారు పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ పాస్టర్లు నాయకుల అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్ అలెక్స్, సైమన్, ప్రభుదాస్, తిరుపతి బాబు, పులి ప్రవీణ్, కందుకూరు ఉపేందర్, నామవరపు రమేష్, ఏసుబాబు, సోమపొంగు కాజా, సోమపంగు మహేష్ కొత్త గుడిబండ ఎస్సీ కాలనీవాసులు తదితరులుపాల్గొన్నారు,

# పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లు

తిరువనంతపురం,మార్చి27(సాక్ష్యం): కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్‌కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

## సాధారణ ప్రసవాల ప్రోత్సహించాలి

## ఆస్పత్రి వైద్య సిబ్బంది హాజరు పట్టిక పరిశీలన

చిట్యాల మార్చి 27(సాక్ష్యం): ఆస్పత్రి ద్వారా నిర్వహించే ప్రసవాల సంఖ్యను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నాడు చిట్యాల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి సిబ్బంది హాజర పట్టికను మందుల రోగుల రిజిస్టర్లను తనిఖీ చేసి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి ఆస్పత్రి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు చేస్తున్నారా,ప్రతిరోజు ఎంతమంది రోగులు ఆసుపత్రి కి వస్తున్నారు,ఎన్ని గర్భిణీ స్త్రీల కేసులు నమోదు అవుతున్నాయి ప్రశ్నించారు ఏమైనా సమస్యలు ఉన్నాయని ప్రశ్నించగా ఆసుపత్రికి విద్యుత్ సమస్య ఉందని వైద్యులు తెలియజేశారు అనంతరము కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ఆసుపత్రి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రసవాల సంఖ్య పెంచాలని ముఖ్యంగా సాధారణ ప్రసవాలను పెంచి ఆపరేషన్లు నియంత్రించాలని ఆపరేషన్లను ప్రోత్సహించవద్దని అన్నారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకునే జంటలను ప్రోత్సహించాలని అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయ, డాక్టర్ సత్య నరేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లీకేజీ గురించి ప్రశ్నిస్తే కేసులు పెడతారా

## బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): లీకేజీ కుంభకోణం నుంచి తప్పించుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ తన అలవాటు- ప్రకారం అడ్డదారులు తొక్కుతున్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీని ప్రశ్నిస్తే కేసులు పెడతారా..అని నిలదీశారు. లీకేజీ మాఫియాకు, కాంగ్రెస్ నాయకులకు ఉన్న సంబంధాలను ప్రజలకు చెప్పడం నేరమా..? అని అడిగారు. కెటిఆర్ దళితులను ఏమన్నారు.. ఎక్కడ ఎవరిని దూషించారని అట్రాసిటీ- కేసు పెట్టారు..? అని నిలదీశారు. ఆయనకు నిందితుల కులం తెలిసే అవకాశముందా..? అని అడిగారు. పదవ తరగతి విద్యార్థుల్లో ఎస్సి, ఎస్టిలు లేరా.. వారికి జరిగిన అన్యాయంపై కెటిఆర్, క్రిషాంక్ మాట్లాడకూడదా..? అని ప్రశ్నించారు. 80 మంది గురుకుల విద్యార్థుల ప్రాణాలు తీసిన రేవంత్ ప్రభుత్వంపైనా, ఎస్సి సబ్ ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టించినందుకు, యాదాద్రిలో ఉప ముఖ్యమంత్రిని అవమానించినందుకు, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని గేట్లు- మూసి బంధించినందుకు, అసెంబ్లీ స్పీకర్‌ను దళితుడని అవమానించినందుకు సిఎం రేవంత్ రెడ్డి పైన కేసు నమోదు చేయాలని అన్నారు. చేవెళ్ల, ఇంద్రవెల్లిలో దళితులను మోసం చేసిన రాహుల్ గాంధీ, రేవంత్‌పై కేసు పెట్టాలని పేర్కొన్నారు. లగచర్లలో గిరిజన భూములను కబ్జా చేసిన తిరుపతి రెడ్డిపైనా, గ్రూప్ 1, 2లో



వర్గీకరణ హామీ ఇచ్చి మోసం చేసిన రేవంత్‌పైనా అట్రాసిటీ- కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం కూడా చేతకాలేదని ఆరోపించారు.
పోలీసులు, అధికారులు ఉండగా నిందితుడు పరీక్ష కేంద్రంలోకి ఎలా వెళ్లారని, జిరాక్స్ సెంటర్లు ఎలా తెరిచాయని అడిగారు. ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యే వరకు ఇంటలిజెన్స్ ఏం చేసింది..? అని నిలదీశారు.కెటిఆర్, క్రిశాంక్, దిలీప్ కొణతంపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం

## అసెంబ్లీలో సభ్యుల తీరుపై మండిపడ్డ శ్రీధర్ బాబు

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజున సభలో తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించే ప్రయత్నంలో ప్రభుత్వంపై అవరోధాలు సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఆ ఘటన వెనుక బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టి భూసేకరణను అడ్డుకున్నారని అన్నారు. ఫార్మా పరిశ్రమల ద్వారా వేలాది ఉద్యోగాలు లభిస్తాయని తెలిసినా, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసేందుకు ప్రతిపక్షాలు అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటు-న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంపై ప్రతిపక్ష కాంగ్రెస్ హయాంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చుతున్నామని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. సీఎం బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ- కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఒకేచోట 144 ఫార్మా కంపెనీలను స్థాపిస్తామని చెప్పిన



రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కుదరకుండా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ అంశంపై స్పందిస్తూ, బీఆర్ఎస్, ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. అయితే అప్పటి ప్రతిపక్ష నేతలుగా తాము ఫార్మాసిటీ-కి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని కూడా ఆయన స్పష్టంగా తెలిపారు.

# వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

## తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ తీర్మానం

చెన్నై,మార్చి27(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుపై గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీ-వల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నామని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహ అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటు-లో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

# రాష్ట్రంలో లోపించిన శాంతిభద్రతలు

## న్యాయవ్యవస్థను కించపర్చేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు : పాడికౌశిక్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి27(సాక్ష్యం): రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని, ఎప్పుడు ఎక్కడ ఏదోఒకటి జరుగుతుందని వీటిని అదుపు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం చెందిందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి న్యాయవ్యవస్థను అవమానించేలా మాట్లాడారని మండిపడ్డారు. శాసనసభ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు. తనపై కోపం ఉంటే తన నియోజకవర్గ రైతులను వేధించొద్దన్నాని సూచించారు. కేసీఆర్ పాలనతో ప్రతి ఎకరాకు నీరు అందిందని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీని బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చిన్నచిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తలేరని వెల్లడించారు. తన ఇంటిపైన దాడి చేసిన వారిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఏడు నెలలైనా ఒక్కరి మీద కూడా యాక్షన్ తీసుకోకపోవడం బాధాకరమన్నారు. నిర్లక్ష్యం వహించిన పోలీసు ఉన్నతాధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. హత్యాయత్నం కేసు నమోదు చేసినా ఇంత వరకు అరెస్టు చేయలేదని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్తే తనపైనే కేసు పెడతా అని డీసీపీ బెదిరించారని చెప్పారు. సభలో తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతున్నదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కాంగ్రెస్, బీజేపీ మైత్రీ బంధం సభ సాక్షిగా మరోసారి బయటపడిందని చెప్పారు. కేంద్రం అనుమతులతో కట్టిన ప్రాజెక్టులపై బీజేపీ సభ్యులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన తీరు సిగ్గుచేటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మండిపడ్డారు. భట్టి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

## తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ

న్యూఢిల్లీ,మార్చి27(సాక్ష్యం): బంగ్లాదేశ్ 53వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ-లుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.



# కారణాలు గుర్తించాలి!

అభిమన్యుని వాళ్ల అమ్మానాన్న స్కూల్ మారుస్తామనుకుంటే ససేమిరా అంటూ గొడవ పెడుతున్నాడు. అలాగే తండ్రి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అక్కడి కొత్త స్కూల్‌కి వెళ్లనంటూ పదేళ్ల రమ్య పేచీ మొదలుపెట్టింది.అభిమన్యుని వాళ్ల అమ్మానాన్న స్కూల్ మారుస్తామనుకుంటే ససేమిరా అంటూ గొడవ పెడుతున్నాడు. అలాగే తండ్రి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అక్కడి కొత్త స్కూల్‌కి వెళ్లనంటూ పదేళ్ల రమ్య పేచీ మొదలుపెట్టింది. మెరుగైన విద్య లేదా ప్రాంతాలు మారేటప్పుడు కొందరు పిల్లలు ఇలా బడి విషయంలో అయిష్టత చూపించడానికి కారణాలు అనేకం అంటున్నారు నిపుణులు.

అప్పటివరకు అలవాటైన ఉపాధ్యాయులు, వాతావరణం, స్నేహితులను వదిలి వెళ్లడమంటే పిల్లల్లో తెలియని బాధ మొదలవుతుంది. కొత్త బడి, అక్కడి వాతావరణంవంటివి ఎలా ఉంటాయో అనే సందేహం వాళ్లలో భయాన్ని కలిగిస్తుంది. దీంతో అక్కడ చేరడానికి తీవ్ర అనాసక్తి ప్రదర్శిస్తారు. వెళ్లం అంటూ మారాం చేస్తారు. ఆ తర్వాత కూడా కొత్త స్కూల్‌కి వెళ్లాల్సి వచ్చిందంటే వాళ్లలో ఒత్తిడి మొదలవుతుంది. అంతేకాదు, గతంలో స్కూల్ మారినప్పుడు తోటిపిల్లలు చేసిన ర్యాగింగ్, కొత్త టీచర్స్ పెట్టిన పరీక్షలువంటివన్నీ గుర్తొస్తాయి. ఈ ఇబ్బందులు తిరిగి ఎదురవుతాయని ఆందోళనకు లోనవుతారు. అలాగే తన పాత స్నేహితులను మిస్ చేయడం, అటువంటివాళ్లు కొత్త ప్రాంతంలో ఉండరేమో అనుకుంటూ నిరాశపడతారు. ఇవన్నీ వాళ్లను సోషల్ యాంగ్జైటీకి గురయ్యేలా చేస్తాయి. ఇది వాళ్లను చదువులో వెనకబడేలా చేయడమే కాదు, శారీరకంగా, మానసికంగా తీవ్ర అనారోగ్యానికి లోనవడానికీ కారణమవుతుంది.

**అవగాహనతో...**

పిల్లలెందుకు కొత్త స్కూల్ అంటే అయిష్టత చూపిస్తున్నారని పెద్దవాళ్లు ఆలోచించాలి. వాళ్ల భావోద్వేగాలను అర్థం చేసుకోవాలి. సమస్య ఏంటో చెప్పమని పూర్తిగా వినాలి. ఆ తర్వాత కొత్త ప్రాంతానికి వెళ్లాల్సిన ఆవశ్యకతను అర్థమయ్యేలా చెప్పాలి. మెరుగైన విద్య కోసం లేదా ఉద్యోగరీత్యా ప్రాంతం మారాల్సి వస్తోందన్న విషయాన్ని వివరించాలి. అంతేకాదు, ఇష్టం లేకుండా పిల్లలను కొత్త స్కూల్‌కు బలవంతంగా తీసుకెళ్లకుండా, దానికన్నా ముందు ఆ బడిపై అవగాహన కలిగించాలి. అక్కడి వాతావరణాన్ని అలవాటు చేయడానికి ప్రయత్నించాలి. ఉపాధ్యాయులను కలిసి మాట్లాడి వాళ్ల గురించి పిల్లలకు చెప్పాలి. కొత్తప్రాంతంలోనూ మంచి స్నేహితులను సంపాదించుకోవచ్చనే ధైర్యాన్నివ్వాలి. దీంతో వాళ్లలో ఆసక్తి కలగడం మొదలవుతుంది. అలాగే పాత స్నేహితులను మరవకుండా కమ్యూనికేట్ చేయించడం మంచిది. అంతేకాదు, స్కూల్‌లో చేరిన తరువాత కూడా ఆ వాతావరణంలో పిల్లలు యిమిడిపోయారా లేదా అనేది చెక్ చేసుకుంటూ ఉంటే చాలు.



# ఇలా నిద్రపోతే మొటిమలొస్తాయట!



**నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..**

నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

**వాటిని మారుస్తున్నారా?**

దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చే విషయంలో చాలామంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. కానీ ఈ నిర్లక్ష్యమే మొటిమలు రావడానికి ప్రధాన కారణమవుతుందంటున్నారు నిపుణులు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం.. తప్పనిసరి! అలాగే ఒకరు ఉపయోగించిన దిండ్లు మరొకరు వాడకుండా జాగ్రత్తపడడమూ ముఖ్యమే. ఫలితంగా మొటిమల సమస్యకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

**మేకప్ తొలగించుకోకపోయినా..!**

నిద్రించే సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయులు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఫలితంగా సౌందర్యం ఇనుమడిస్తుంది. అయితే ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావాలంటే.. నిద్రపోయే ముందు చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిదంటున్నారు నిపుణులు. కొంతమంది ఓపిక లేదనో, నిర్లక్ష్యంతోనో.. మేకప్ తొలగించకుండా లేదంటే పైపైన తొలగించుకొని నిద్రపోతారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. కాబట్టి ఈ సమస్య రాకుండా ఉండాలంటే.. మేకప్ పూర్తిగా తొలగించుకున్నాకే నిద్రపోవాలంటున్నారు నిపుణులు. అప్పుడే చర్మానికి రక్తప్రసరణ కూడా మెరుగై.. మేను కాంతివంతంగా మారుతుందంటున్నారు.

**జుట్టుకు దట్టంగా నూనె!**

కొంతమంది ఉదయాన్నే తలస్నానం చేయచ్చన్న ఉద్దేశంతో.. రాత్రి పడుకునే ముందే జుట్టుకు నూనె పెడుతుంటారు. అయితే ఈ అలవాటు క్రమంగా మొటిమలకు దారితీస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగంటే.. కుదుళ్లలోని జిడ్డుదనం పరోక్షంగా ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇలా అవసరానికి మించి ఎక్కువ నూనెలు ఉత్పత్తవడం వల్ల ముఖంపై మొటిమలొస్తాయి. కాబట్టి పడుకునే ముందు ఈ అలవాటును మానుకోమంటున్నారు నిపుణులు. దీనికి ప్రత్యామ్నాయంగా.. తలస్నానం చేయడానికి రెండు గంటల ముందు జుట్టుకు నూనె పట్టించి.. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయడం మంచిదంటున్నారు. ఫలితంగా మొటిమల ముప్పు తప్పుతుందంటున్నారు.

**వాతావరణమూ ముఖ్యమే!**

కొంతమందికి బెడ్‌రూమ్‌లో వాతావరణం వెచ్చగా ఉంటే నిద్ర పడుతుంది.. మరికొందరు ఏ కాలమైనా ఏసీ వేసుకొని పడుకుంటారు. నిజానికి నిద్రించే సమయంలో పడకగది వాతావరణం కూడా మొటిమలకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. గాల్లో తేమ ఎక్కువగా ఉండడం, గదిలో ఉష్ణోగ్రత పెరిగిపోవడం వల్ల.. చర్మం ఎక్కువ సీబమ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఫలితంగా జిడ్డుదనం పెరిగిపోయి మొటిమలొస్తాయి. అదే చల్లటి వాతావరణం ఉంటే.. చర్మం పొడిబారిపోతుంది. ఫలితంగా చర్మాన్ని తేమగా మార్చుకోవడానికి ఎక్కువ క్రీమ్‌లు, మాయిశ్చరైజర్లు రాసుకోవాల్సి వస్తుంది. దీనివల్ల కూడా చర్మం జిడ్డుగా మారి మొటిమల సమస్య వేధిస్తుంది. కాబట్టి పడకగదిలోని వాతావరణం మరీ వేడిగా, మరీ చల్లగా లేకుండా చూసుకోవాలి. అలాగే ఏసీలు, హ్యుమిడిఫైయర్ల వినియోగం ఎంత తగ్గిస్తే అంత మంచిదంటున్నారు.నిపుణులు.వీటితో పాటు రాత్రి పడుకునే ముందు కాఫీ/టీ వంటివి తాగకపోవడం; చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోకపోవడం, నిపుణుల సలహా మేరకు కొన్ని రకాల నైట్ క్రీమ్‌లు వాడడం.. ఇలాంటి అలవాట్ల వల్ల కూడా మొటిమలకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

# పిల్లల పెంపకంలో.. ఏనుగుల్ని చూసి నేర్చుకోవాలట..!



ఎంతసేపూ చదువులు, మార్కులు అంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తారే కానీ.. వాళ్ల భావోద్వేగాల్ని చాలామంది పేరెంట్స్ అర్థం చేసుకోరు. ఇది వారిలో ఒక రకమైన భయాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల తల్లిదండ్రులు-పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ లోపించి.. తమకున్న సమస్యల్ని, ఇబ్బందుల్నీ పేరెంట్స్‌తో పంచుకోలేకపోతారు.ఎంతసేపూ చదువులు, మార్కులు అంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తారే కానీ.. వాళ్ల భావోద్వేగాల్ని చాలామంది పేరెంట్స్ అర్థం చేసుకోరు. ఇది వారిలో ఒక రకమైన భయాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల తల్లిదండ్రులు-పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ లోపించి.. తమకున్న సమస్యల్ని, ఇబ్బందుల్నీ పేరెంట్స్‌తో పంచుకోలేకపోతారు. ఇది పిల్లల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. కాబట్టి పిల్లల మార్కులు, ఆటల్లో పెర్ఫార్మెన్స్ ఎలా ఉన్నా.. వారికి తామున్నామన్న భరోసా కల్పించడం, ఎమోషనల్‌గా దగ్గరవడం ముఖ్యమంటున్నారు. దీన్నే 'ఎలిఫెంట్ పేరెంటింగ్' అంటారు. మరి, దీనివల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం రండి..

పిల్లల పెంపకంలో ఒక్కొక్కరిదీ ఒక్కో స్టైల్. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని అతి గారాబం చేస్తే.. మరికొందరు తమ పిల్లలే చదువులో ముందుండాలనుకుంటారు.. ఇంకొందరిని ఆటల్లో ప్రోత్సహిస్తుంటారు. అయితే వీటన్నింటి కంటే పిల్లలకు తమ తల్లిదండ్రులు ఎమోషనల్‌గా దగ్గరవడం ముఖ్యమంటున్నారు. వారి భావోద్వేగాల్ని అర్థం చేసుకొని దానికి తగ్గట్లు నడుచు కుంటే.. ఇద్దరి మధ్య అనుబంధం దృఢమవడంతో పాటు.. పిల్లలూ మంచి వ్యక్తులుగా ఎదుగుతారంటున్నారు. ఇందుకు 'ఎలిఫెంట్ పేరెంటింగ్'నే ఉదహరిస్తున్నారు.

**పిల్లలకు తోడూ-నీడగా!**

ఏనుగుల్ని పరిశీలిస్తే.. అవి వాటి పిల్లల్ని ఎంతో ముద్దు చేస్తాయి. ఎప్పుడూ వాటికి దగ్గరగా ఉంటూనే వాటిని సంరక్షిస్తుంటాయి. ఇలా పిల్లల్ని మన రక్షణ వలయంలో ఉంచుకోవడం వల్ల వారిలో ఒక రకమైన ధైర్యం అలవడుతుంది. దీనివల్ల జీవితంలో ఎలాంటి ఆపద వచ్చినా వారు ధైర్యంగా ఎదుర్కోగలుగుతారంటున్నారు నిపుణులు.

గున్న ఏనుగు తన తల్లితోనే కాదు.. ఇతర ఏనుగులతోనూ ప్రేమగా ఉంటుంది. ఇందుకు ఆ పిల్ల ఏనుగు తల్లే కారణం. ఎందుకంటే తల్లి ఏనుగు చిన్న వయసు నుంచే తన పిల్లల్ని ఇతర ఏనుగులతో కలిసిపోయేలా ప్రోత్సహిస్తుందట! ఇలా మనమూ మన పిల్లల్ని.. మన బంధువులు, స్నేహితులతో కలుపుగోలుగా ఉండడం నేర్పితే.. వారిలో సామాజిక నైపుణ్యాలు అలవడతాయంటున్నారు. ఇది నలుగురిలోనూ దూసుకుపోయే శక్తిని వారికి అందిస్తుందంటున్నారు.

చిన్నారుల ఎదుగుదలలో తల్లిదండ్రులే కాదు.. వాళ్ల గ్రాండ్‌పేరెంట్స్ పాత్ర కూడా కీలకమే! కాబట్టి ఎలాగైతే పిల్ల ఏనుగులు వాళ్ల కుటుంబంతో గడిపే అవకాశం వాటి తల్లులు తమకు ఇస్తాయో.. అలాగే మన పిల్లల్ని వాళ్ల అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య, అత్తలు, మామలు, ఇతర కుటుంబ సభ్యులతో గడిపేలా ప్రోత్సహించాలంటున్నారు నిపుణులు. దీనివల్ల అనుబంధాల విలువేంటో చిన్నారులు తెలుసుకోగలరని చెబుతున్నారు.

ఏనుగులు తమ తోటి జంతువులు చేసే పనుల్ని సునిశితంగా పరిశీలిస్తాయట! ఈ క్రమంలోనే పిల్ల ఏనుగులు చాలా విషయాలు నేర్చుకుంటాయట! కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇలాంటి అలవాటును అలవర్చాలంటున్నారు నిపుణులు. ఎప్పుడూ మొబైల్స్‌తో గడపడం కాకుండా.. పుస్తకాలు చదవడం, ఇతర మంచి పనుల్ని తాము చేస్తూ.. పిల్లలూ చేసేలా ప్రోత్సహించాలంటున్నారు. ఫలితంగా పిల్లలకు మంచి నడవడిక అలవడుతుంది.

ఏనుగులు ఎంత ఓపిగ్గా, ప్రశాంతంగా ఉంటాయో మనం చూస్తుంటాం. తల్లి ఏనుగులోని ఈ లక్షణాల్నే పిల్ల ఏనుగులూ పుణికిపుచ్చుకుంటాయి. ఇదే విధంగా పేరెంట్స్ కూడా ప్రశాంతంగా ఉంటూ, పిల్లలు చెప్పేది ఓపిగ్గా వింటూ.. వారి సమస్యలు తీర్చాలి. అప్పుడే వాళ్లూ ఏదీ దాచుకోకుండా పంచుకోగలుగుతారు. ఈ పారదర్శకత పేరెంట్స్‌కి-పిల్లలకు మధ్య అనుబంధాన్ని పెంచుతుంది. అలాగే ఓపిక, ప్రశాంతత.. పిల్లలూ భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తాయి.

ఏదైనా జంతువు ఒక్క ఏనుగు మీద దాడి చేస్తే.. అన్ని ఏనుగులు గుమిగూడి ప్రతిదాడి చేయడం కొన్ని వీడియోల్లో చూస్తుంటాం. ఇలా కుటుంబంలోనూ అందరూ సమష్టిగా ఉండడం వల్ల ఎలాంటి ఆపదనైనా కలిసికట్టుగా ఎదుర్కోవచ్చని పిల్లలకు అర్థమవుతుంది. కాబట్టి పిల్లల ముందు భార్యాభర్తలిద్దరూ కీచులాడుకోవడం కాకుండా.. స్నేహితుల్లా మెలగాలి. దీనివల్ల వారూ పెద్దయ్యాక వారి భాగస్వామితో ప్రేమగా ఉండగలుగుతారు.

**అతి వద్దు!**

అయితే ఏనుగుల్ని చూసి నేర్చుకోమన్నారు కదా అని.. ఎప్పుడూ పిల్లల వెంటే ఉంటూ వారిని అతి గారాబం చేయడం, ప్రతి విషయంలో వారిని అదుపు చేసి వారి స్వేచ్ఛను హరించడం, ఆసక్తి ఉన్న అంశాల్లో ప్రోత్సహించకపోవడం.. వంటి పొరపాట్లు అస్సలు చేయకూడదంటున్నారు నిపుణులు. దీనివల్ల వాళ్లు మరీ సున్నిత మనస్కులుగా తయారయ్యే అవకాశాలూ ఉన్నాయంటున్నారు. కాబట్టి మనం నేర్పే ఏ విషయమైనా వారిలో అభద్రతను తొలగించి.. ధైర్యంగా ముందుకు సాగేలా ఉండాలంటున్నారు.

# నేలపైనే కూర్చొని తినాలట!





**ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! ఎందుకంటే ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. కానీ దీని కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు.ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! ఎందుకంటే ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. కానీ దీని కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..**

**కండరాలు దృఢంగా!**

నేల మీద కూర్చొని తినడం చాలా సౌకర్యంగా ఉంటుంది. అలాగే దీనివల్ల పొట్ట చుట్టూ ఉండే కండరాల్లో నొప్పి ఉంటే తొలగిపోతుంది. ఇలా రోజూ కింద కూర్చొని తినడం అలవాటు చేసుకుంటే కండరాల్లో కదలిక పెరిగి అవి ఫ్లెక్సిబుల్‌గా, దృఢంగా మారతాయి. అలాగే ఈ భంగిమ వివిధ రకాల శారీరక నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందంటున్నారు నిపుణులు.

**జీర్ణక్రియ సాఫీగా..**

కింద కూర్చొని నేలపై ప్లేట్ పెట్టుకుని తినడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంటున్నారు నిపుణులు. ఈ ప్రక్రియలో భోజనం నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగడం, తిరిగి వెనక్కి రావడం.. ఇలా వెంటవెంటనే చేసే భంగిమల వల్ల ఆహారం జీర్ణం కావడానికి అవసరమైన ఆమ్లాలు శరీరంలో ఉత్పత్తవుతాయట. తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే శరీరానికి కావాల్సిన శక్తి కూడా అందుతుంది.

**బరువు తగ్గచ్చు..**

నేలమీద కూర్చొని భోంచేయడం వల్ల బరువు కూడా తగ్గచ్చట! అదెలాగంటే.. సాధారణంగా మనకు సరిపోయేంత తిన్నామా? లేదా? అనే విషయం తెలియడానికి పొట్ట నుంచి మెదడుకు సిగ్నల్స్ అందించే నాడి ఒకటి ఉంటుంది. డైనింగ్ టేబుల్‌పై తినడం కంటే కింద కూర్చొని తినడం వల్ల ఈ నాడి మరింత సమర్థంగా పనిచేస్తుందట! కాబట్టి మనకు సరిపోయేంత ఆహారం మాత్రమే తీసుకుంటాం.. ఫలితంగా బరువును అదుపులో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**బంధాలు పటిష్టం..**

ఒకసారి మీ కుటుంబ సభ్యులందరితో కలిసి హాయిగా కింద కూర్చొని తినండి.. మనసుకు ఎంత ప్రశాంతంగా ఉంటుందో మీకే అర్థమవుతుంది. ఇది పరోక్షంగా అనుబంధాల్నీ పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.అయితే నడుమునొప్పి, కీళ్ల నొప్పులు ఉన్న వారు మాత్రం.. వైద్యుల సలహా, తమ సౌకర్యం మేరకు ఎక్కడ కంఫర్ట్‌గా ఉంటే అక్కడ కూర్చొని తినడం మేలు!

## కడప గెలుపుతో సంబరాలు వద్దు

రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం
రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కడప,మార్చి27(సాక్ష్యం): కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కై–వసం చేసుకుంది.. దీనిపై స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. హాట్ కామెంట్స్ చేశారు.. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి లాగా ఎన్నికలు జరగకుండా రౌడీయిజం, పోలీస్ ఇజంతో ప్రవర్తించలేదన్నారు. మా ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయింది.. మేం ఎక్కడ కూడా ఏ మున్సిపల్ చైర్మన్, జడ్పీ చైర్మన్, ఎంపీపీని దించేందుకు మా నాయకత్వం కానీ, మేము కానీ ముందుకు రాలేదన్నారు.. ఉమ్మడి కడప జిల్లాలో జడ్పీ చైర్మన్ దక్కించుకున్నామంటూ వైసీపీ వారు కేకులు కోసుకోవడం, దండలు వేసుకోవడం వంటివి చేస్తూ హడావిడి చేస్తున్నారు.. ఉమ్మడి కడప జిల్లాలోని 50 జడ్పీటీసీలు రాజీనామాలు చేసి ఈరోజు ఎన్నికలకు వస్తే ఎవరు గెలుస్తారో తెలుస్తుందంటూ.. వైసీపీ నేతలకు సవాల్ విసిరారు.. వైసీపీ వాళ్లు వాళ్ల కుర్చీల కోసం వాళ్లే కొట్లాడుకొని తెలుగుదేశంపై మేం యుద్ధం చేసి జడ్పీ చైర్మన్ ను కైవసం చేసుకున్నామంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. రాబోయే ఒకటిన్నర సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి... త్వరలో అన్ని స్థానాల్లో కూటమి ప్రభుత్వం పోటీ చేస్తుంది.. గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎలా గెలిచారో ఆ విధంగా స్థానిక సంస్థలలో కూటమి అభ్యర్థులు కూడా అత్యధిక మెజార్టీతో గెలుస్తారనే నమ్మకాన్ని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెలిబుచ్చారు.

## అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్

బిజెపిలో చేరిన బిక్కవోలు ఎంపిటిసిలు

కాకినాడ,మార్చి27(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతూనే ఉన్నాయి.. ఇప్పటికే ఎంపీలు మొదలుకొని.. ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు.. మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, కిందిస్థాయి ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది.. పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీల్లో చేరుతున్నారు.. తాజాగా, తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.. బిక్కవోలులో పలువురు వైసీపీ ఎంపీటీసీలు పార్టీకి రాజీనామా చేసి.. భారతీయ జనతా పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ ఎన్నికల్లో తొస్సిపూడి ఎంపీటీ–సీ సభ్యురాలు తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, రిటర్నింగ్ అధికారి ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.. టీ–డీపీ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి.. నూతన ఎంపీపీ సుమకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో, రాష్ట్రంలో తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. గతంలో వైసీపీ ఎంపీపీ రాజీనామా చేయగా ఆ పదవికి నేడు ఎన్నికలు జరిగిన విషయం విదితమే.. అయితే, అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు ఎంపీపీ స్థానం కోసం.. వైఎస్ఆర్సీపీకి చెందిన పదిమంది ఎంపీటీ–సీలను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నట్టు– బీజేపీ నేతలపై విమర్శలు వినిపిస్తున్నాయి.. కో ఆప్షన్ సభ్యులు ఓట్లతో కలిపి బిక్కవోలు ఎంపీపీ పదవిని బీజేపీ దక్కించుకుంది.. రాష్ట్రంలో బీజేపీ తరపున ఎన్ని–కై–న మొట్టమొదటి ఎంపీపీ స్థానం ఇదే.. తొస్సిపూడికి చెందిన సుమా సూర్య చంద్రారెడ్డి ఎంపీపీగా ఎన్నికయ్యారు.. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారం మొత్తం కొనసాగినట్టు– చెబుతున్నారు.. ఎన్నికకు కొద్దిసేపటి ముందే బీజేపీలో చేరి కండువాలు మార్చుకున్నారు ఎంపీటీ–సీలు..

## కొడాలి నానికి జగన్ పరామర్శ

ఫోన్ చేసి ఆరోగ్యంపై ఆరా

అమరావతి,మార్చి27(సాక్ష్యం):
వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని ఫోన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. నానికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని నిర్ధారించిన ఏఐజీ వైద్యులు.. వైద్య పరీక్షల్లో గుండె సంబంధిత సమస్యలున్నట్టు, మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు– వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారు. త్వరలోనే ఆపరేషన్ కూడా చేయాల్సి ఉంటు–ందని నాని కుటు–ంబ సభ్యులకు ఏఐజీ డాక్టర్లు సమాచారం ఇచ్చారు. ఇక, డాక్టర్లతో మాట్లాడి కొడాలి నాని అనారోగ్యంపై వాకబు చేసి ధైర్యంగా ఉండాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బంధువులు, సన్నిహితులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతారనే ఉద్దేశంతో నాని ఆరోగ్యంపై ముందుగా వెల్లడించని వైసీపీ నేతలు.. అయితే, నిన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిరావడంతో హైదరాబాద్ లోని కొండాపూర్ గల ఏఐజీ ఆసుపత్రిలో అతడ్ని జాయిన్ చేశారు. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో కొడాలి నాని చికిత్స పొందుతున్నారు.

## చంద్రబాబుకు పాదాభివందనం చేసిన జయమంగళ

పోలవరం,మార్చి27(సాక్ష్యం): ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం పర్యటనలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. సీఎం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు పోలవరం చేరుకున్నారు. గంట ఆలస్యంగా వచ్చినా.. ఆయన దాదాపు నాలుగు గంటల పాటు పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద చంద్రబాబుకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అయితే, ఇటీవల వైసీపీ నుంచి జనసేనలో చేరిన మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, టీడీపీ చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌లు సీఎం చంద్రబాబుకు పాదాభివందనం చేశారు.
తన కాళ్లకు నమస్కరించిన జయమంగళ వెంకటరమణను ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు సీఎం చంద్రబాబు.. 1999లో టీడీపీ నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు జయమంగళ.. 2009 ఎన్నికల్లో కైకలూరు నుంచి పోటీ– చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.. 2019లో పోటీ– చేసి ఓడిపోయారు. అయితే, 2023 ఫిబ్రవరిలో వైసీపీలో చేరి.. ఆ తర్వాత ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు.. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 నవంబర్ 23న వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన ఆయన.. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు.

## పిఠాపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

అమరావతి,మార్చి27(సాక్ష్యం): పిఠాపురం అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టారు.. ఇకపై వరుసగా సమీక్షలు నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు.. పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన డిప్యూటీ–సీఎం పేషి అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అధికారులతో గురువారం నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు పవన్. అధికారులతో రివ్యూలో కీలక సూచలను చేశారు.. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని ఆదేశించారు.. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా పోలీస్ శాఖ చులకన అవుతోందన్న ఆయన.. ప్రతివారం పిఠాపురం అభివృద్ధిపై సమీక్ష చేస్తానని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పురోగతిని పరిశీలించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న ఆయన.. వేసవిలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం ఉండ కూడదు.. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశాను.. పిఠాపురం – ఉప్పాడ రైల్వే గేటు– వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగాం.. రూ.59.7 కోట్లు– నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.. ఇక, ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాం..

# జగన్ నిర్లక్ష్యం వల్ల పోలవరం ఆలస్యం

**నిర్వాసితులతో చంద్రబాబు సమావేశం**
**ప్రాజెక్ట్ పనులపై ఏరియల్ సర్వే**
**హిందూ ధర్మంపై ఎవరి హయాంలో దాడులు**
**కాశీనాయన ఆలయాన్ని కూల్చేస్తే చర్యలేవి**
**ఎక్స్ వేదికగా జగన్ తీవ్ర స్పందన**

పోలవరం,మార్చి27(సాక్ష్యం):
గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పోలవరం నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందని సిఎం చంద్రబాబు అన్నారు. 2019లో తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చివుంటే ఈ పాటికి ప్రాజెక్ట్ పూర్తయ్యేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంకి ఏపీ సీఎం చంద్రబాబు చేరుకుని ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు– చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో 33సార్లు పోలవరం వచ్చి ప్రాజెక్టు పూర్తి చేయడం, పునరావాస కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. కానీ, పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. నిర్వాసితులకు రూ. 10 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పింది.. టీడీపీ ప్రభుత్వం కొనసాగివుంటే 2020 కంతా పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కూడా పెరిగింది.. పోలవరం కోసం తెలంగాణలో ఉన్న 7 మండలాలను ఏపీలో విలీనం చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత జగన్ పాలనలో డయాఫ్రమ్ వాల్ కొట్టుకు పోయింది.. జగన్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల వందల కోట్ల ప్రజాధనం వృధా అయిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. అలాగే, గత ప్రభుత్వంలో పోలవరానికి వచ్చిన డబ్బులు దారి మళ్లించారు.. దాని వల్ల నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇక, ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డారు.. 2027నాటికి పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించడమే



లక్ష్యంగా పెట్టు–కున్నాం.. పునరావాసం పూర్తయ్యాకనే.. ప్రాజెక్టు నీళ్లు వదిలి పెడతాం.. నిర్వాసితుల ఆదాయం పెరిగే మార్గాలను కూడా కల్పిస్తామన్నారు. నిర్వాసితులు ఇతరుల మాటలు విని మోసపోవద్దు అని సూచించారు. అన్ని డాక్యుమెంట్లు– సరిగ్గా ఉంటేనే కేంద్రం పునరావాసం నిధులు ఇస్తుంది.. దళారులు, మధ్యవర్తులు, దొంగలు లేకుండా నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందని చంద్రబాబు వెల్లడించారు. పోలవరం వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సైతం పరిశీలించారు. ఇక, ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు– చేసిన సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. గత కొన్నేళ్లగా ఎదురైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకి పోలవరం నిర్వాసితులు వివరించారు.
అయితే, వరదల సమయంలో ఇల్లు ఖాళీ చేసిన వారిని నాన్ రెసిడెంట్ గా చూపించి పరిహారం ఇవ్వలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి పోలవరం నిర్వాసితులు తెలియజేశారు. గత ప్రభుత్వ హయంలో నిర్వాసితులను తెలంగాణలో కలపాలని రోడ్డెక్కినట్టు గుర్తు చేశారు. తమను ఈ ప్రభుత్వమైన అదుకోవాలని వారు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆలయాల కూల్చివేతలు, హిందూధర్మంపై కొనసాగుతున్న దాడులపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా? అని జగన్ ప్రశ్నించారు. ఇక, అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేతతో పాటు– వాటి తొలగింపుపై 2023 ఆగస్టు 7న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చింది అని మాజీ సీఎం జగన్ తెలిపారు. కానీ, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా?.. ఈ అంశంపై అప్పటి కేంద్ర మంత్రికి నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్ర పరిధిలో ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని కోరాను.. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్య కూడా తీసుకోలేదు.. ఆలయాల పట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణ పట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది అని జగన్ తెలిపారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది అని వైఎస్ జగన్ ఆరోపించారు. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. అయితే, డిప్యూటీ–సీఎం పర్యవేక్షణలో ఉన్న పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన దాడి చేశారని మండిపడ్డారు. ఇక, ఈ కూటమి ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీ–టీ–డీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశీనాయన క్షేత్రంలో గుడి కూల్చివేశారని జగన్ తెలిపారు.

# ఏపీలో 28 ఎంపిపీ, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు

కూటమి, వైసీపీ మధ్య పోటాపోటీ
ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ్గకుండా 144 సెక్షన్ అమలు

అమరావతి, మార్చి27(సాక్ష్యం):
ఏపీలో స్థానిక సంస్థల స్థానాల 28 ఎంపీపీలు, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి , వైసీపీ మధ్య పోటీ నెలకొంది. కాగా కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో అక్కడ వైసీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది.
కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికలో ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకుమారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి సంబంధించిన కొంతమంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎవరు ఎంపీపీగా ఎన్నిక అవుతారన్న ఉత్కంఠత కలిగిస్తోంది. పశ్చిమగోదావరి జిల్లా.. అత్తిలిలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ కూటమి, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వైసీపీకి చెందినవారు కారుమూరి నివాసం నుండి ఎంపీటీసీలతో వెళుతుండగా అక్కడ వారిని టీడీపీ కూటమి నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేశారు. బిక్కవోలు మండలం బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. ఏపీలోనే తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ గెలిచారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. తేతలి సుమను అభినందించారు. కడప జిల్లాలో ఉమ్మడి కడప జడ్పీచైర్మెన్ గా వైసీపీకి చెందిన రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఒకే నామినేషన్ రావడంతో ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కడప పరిషత్ చైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ చైర్మన్‌గా రామ గోవిందరెడ్డి చేత కలెక్టర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనకాపల్లి జిల్లాలో సబ్బవరం మండలం, నారపాడులో వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. గతంలో వైస్ ఎంపీపీగా ఉన్న చౌక్కాకుల గోవింద్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. దానికి ఈ రోజు ఎన్నిక జరుగుతోంది. దీంతో ఎంపీటీసీలు జనసేన అభ్యర్థి మామిడి




లక్ష్మిని వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ మండల ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా వైసీపీ 13 గెలిపొందగా టీడీపీ ఒకరు గెలుపొందారు. వైసీపీ నుండి ఒకరు టీడీపీలోకి చేరారు. దీంతో ప్రస్తుతం టీడీపీకి ఇద్దరు, వైసీపీకి 12 మంది సభ్యులు ఉన్నారు. ఇక్కడ ఎన్నికపై ఉత్కంఠత నెలకొంది. ఏలూరు జిల్లాలో కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. మొత్తం 22 మంది ఎంపీటీసీలకు ఒకరు మరణించగా, మరొకరు రాజీనామా చేయగా 20 మంది మధ్య పోటా పోటీ నెలకొంది. కూటమికి పది వైసీపీకి పది మంది ఉండటంతో పోటీ ఉత్కంఠతగా మారింది. ఎన్నిక జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

## కడప జడ్పి చైర్మన్‌గా రామగోవిందురెడ్డి

ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కలెక్టర్ ప్రకటన
వెంటనే ప్రమాణ స్వీకారం చేయించిన కలెక్టర్

కడప,మార్చి27(సాక్ష్యం): కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గా బి.మఠం మండలానికి చెందిన జడ్పిటిసి ముత్యాల రామగోవిందు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జడ్పీ చైర్మన్ ఎన్నికకు జెడ్పీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారిగా కలెక్టర్



శ్రీధర్ వ్యవహరించారు. చైర్మన్ పదవికి ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో జడ్పీ చైర్మన్‌గా రామగోవిందరెడ్డిని ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికై– చైర్మన్ కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి, డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, జడ్పిటిసిలు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ చైర్మన్ పదవికి నామినేషన్ ఒకటి మాత్రమే రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించామన్నారు. చైర్మన్ అభ్యర్థిని ఇద్దరు జెడ్పిటిసిలు బయపు రెడ్డి, ప్రసాద్ ప్రతిపాదించారని తెలిపారు. చైర్మన్ పదవికి మరొక ప్రతిపాదన అందలేదని చెప్పారు. కోరం పూర్తిగా ఉందని పేర్కొన్నారు. వైయస్సార్ కడప ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గా రామ గోవిందు రెడ్డిని ఎన్ని–కై–నట్లు– ప్రకటించామని పేర్కొన్నారు. వేదిక పైకి ఆహ్వానించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కడప డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో సీఐలు, ఎస్సైలు, పోలీసులను మోహరించారు.

## ఢిల్లీ లిక్కర్ కన్నా ఎపి లిక్కర్ అతిపెద్దది

ఎక్సైజ్ జ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు

అమరావతి,మార్చి27(సాక్ష్యం): లిక్కర్ స్కాంపై ఎక్సైజ్ జ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు లిక్కర్ స్కామ్ జరిగిందన్న ఆయన.. ఇది జగమెరిగిన సత్యం.. ఢిల్లీ లిక్కర్ స్కామ్.. ఏపీ లిక్కర్ స్కామ్ ముందు పీనట్స్ అంత ఉందని పేర్కొన్నారు.. లిక్కర్ స్కామ్ అతి పెద్ద స్కామ్ అని మొదటినుంచి మేం చెబుతున్నాం.. వైసీపీ నుంచి బయటకు వచ్చి మా పార్టీ నుంచి గెలిచిన ఎంపీ లావు పార్లమెంట్ లో చెప్పారు.. ఇదే విషయంపై కేంద్ర హోంమంత్రికి వినతి పత్రం కూడా ఇచ్చారని తెలిపారు.. విజయసాయి రెడ్డి కూడా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి లిక్కర్ స్కామ్ లో వైఎస్ జగన్ ఏజెంట్ గా ఉన్నాడని చెప్పారన్న ఆయన.. వాళ్ల నాయకులే ఇదంతా చెబుతున్నారు.. లిక్కర్ లో ప్రతి దశలో స్కామ్ జరిగిందని ఆరోపించారు..రాష్ట్రం ఈ స్కామ్ వల్ల వేల కోట్ల ఆదాయం కోల్పోయిందన్నారు మంత్రి కొల్లు.. దీనివల్ల పక్క రాష్ట్రాలు బాగుపడ్డాయన్న ఆయన.. 99 వేల కోట్లు– నగదు లావాదేవీలు జరిగాయి.. లిక్కర్ స్కామ్ పై సీఐడీ, సిట్ విచారణ జరుగుతోందన్నారు.. మరోవైపు, బియ్యం కేసు ఇంకా విచారణ దశలో ఉందని పేర్ని నాని గుర్తు పెట్టు–కోవాలని సూచించారు.. ముందస్తు బెయిల్ వచ్చిందని ఏది పడితే అది వాగితే పేర్ని నానికి బాగోదని వార్నింగ్ ఇచ్చారు.. నాసిరకం బ్రాండ్స్ వల్ల అనేక మంది చనిపోయారు.. సరైన సమయంలో అందరూ అరెస్ట్ అవ్వక తప్పదని పేర్కొన్నారు మంత్రి కొల్లు రవీంద్ర.. కాగా, ఏపీ లిక్కర్ స్కామ్‌పై పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు.. తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి కూడా లిక్కర్ స్కామ్‌పై చర్చించిన విషయం విదితమే..



# మెరుపు ఇన్నింగ్స్‌తో విజృంభించిన డికాక్




ఐపీఎల్ 2025లో భాగంగా బుధవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో కోల్‌కతా నైట్‌రైడర్స్ విజయం సాధించింది. జట్టు 8 వికెట్ల తేడాతో రాజస్థాన్‌ను చిత్తు చేసింది. రాజస్థాన్ విధించిన 152 లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా సునాయాసంగా టార్గెట్‌ను ఛేదించింది. క్వింటన్ డికాక్ (97 నాటౌట్‌బీ 61 బంతుల్లో 8ఐ4, 6ఐ6) సూపర్ ఇన్నింగ్స్‌తో లక్ష్యాన్ని 17.3 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. కాగా రాజస్థాన్‌కు వరుసగా ఇది రెండో ఓటమి. రాయల్స్ ఇన్నింగ్స్ సాగిన తీరు చూస్తే ఛేదనలో కోల్‌కతా కూడా కష్టపడుతుంది అని అనిపించింది. కానీ డికాక్ రాజస్థాన్‌కు ఆ అవకాశం ఇవ్వలేదు. సునీల్ నరైన్ అనారోగ్యం బారిన పడడం వల్ల ఈ మ్యాచ్‌లో ఆడిన మొయిన్ అలీ ఓపెనింగ్‌లో డికాక్‌తో జట్టు కట్టాడు. కానీ ఈ ఇంగ్లిష్ ఆల్‌రౌండర్ నరైన్‌లా బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. తీవ్రంగా తడబడ్డ మొయిన్ (5) రనౌటై వెనుదిరిగాడు. రహానె (18) సైతం ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. అయినా నైట్‌రైడర్స్‌కు ఏమాత్రం ఇబ్బంది కలగలేదు. మ్యాచ్‌లో మిగతా బ్యాటర్లు ఇబ్బంది పడ్డ పిచ్‌పై డికాక్ అలవోకగా భారీ షాట్లు బాదాడు. పేసర్లు, స్పిన్నర్లు అని తేడా లేకుండా అందరి బౌలింగ్‌లో ఫోర్లు, సిక్సర్లు కొట్టాడు. 35 బంతుల్లో అర్ధశతకం సాధించిన డికాక్ తర్వాత ఇంకా దూకుడుగా ఆడాడు. నాలుగో స్థానంలో 'ఇంపాక్ట్ ప్లేయర్'గా వచ్చిన రఘువంశీ (22 నాటౌట్) నుంచి డికాక్‌కు చక్కటి సహకారం అందడం వల్ల కోల్‌కతా ఛేదన సాఫీగా సాగిపోయింది. ఈ జోడీ మూడో వికెట్‌కు 83 పరుగులు జోడించింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 151 పరుగులు చేసింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ 28 బంతుల్లో 05 ఫోర్లతో 33 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (29బీ 24 బంతుల్లో 2%ఇ4, 2ఇ%6), సంజు శాంసన్ (13బీ 11 బంతుల్లో 2%ఇ%4) పరుగులు చేశారు. కెప్టెన్ రియాన్ పరాగ్ (25బీ 15 బంతుల్లో 3%ఇ%6) దూకుడుగా ఆడినప్పటికీ క్రీజులో ఎక్కువ సేపు నిలదొక్కుకోలేకపోయాడు. నితీశ్ రాణా (8), వానిందు హసరంగ (4), శుభ: దూబె (9) పరుగులు మాత్రమే చేశారు. జోఫ్రా ఆర్చర్ (16బీ 7 బంతుల్లో 2%ఇ%6) పోరాటంతో స్కోర్ 150 దాటింది. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ, వైభవ్ అరోరా, హర్షిత్ రాణా తలో రెండు వికెట్లు పడగొట్టారు. స్పెన్సర్ జాన్సన్‌కు ఒక వికెట్ దక్కింది.

# ఇంగ్లాండ్ సిరీస్ కు టీమిండియా కెప్టెన్‌గా ఎవరు?

## జస్ప్రీత్ బుమ్రా సారథ్యం వహించే అవకాశం!

వచ్చే జూన్ లో ఇండియా ప్రతిష్టాత్మక ఇంగ్లాండ్ పర్యటన చేయబోతోంది. అందులో ఐదు టెస్టులను ఆడబోతోంది. జూన్ 20 నుంచి ప్రారంభమయ్యే ఈ 027 ఐసీసీ టెస్టు చాంపియన్ ండియా మొదలు పెట్టనుంది. ండ్ సిరీస్ కు కెప్టెన్ రోహిత్ హరించనున్నట్లు తెలుస్తోంది. చాంపియన్స్ ట్రోఫీని రోహిత్ సారథ్యంలోనే భారత్ నెగ్గిన నేపథ్యంలో, ఈ సిరీస్ కు కూడా అతడినే కెప్టెన్ గా ఎంపిక చేసే అవకాశముందని సమాచారం. నిజానికి టెస్టుల్లో రోహిత్ ప్రదర్శన అంత బాగా లేదు. అటు ఆటగాడిగా, ఇటు కెప్టెన్ గా తను గతేడాది ఘోరంగా విఫలమయ్యాడు. ముఖ్యంగా తను కెప్టెన్ గా ఉన్నప్పుడే సొంతగడ్డపై 12 ఏళ్ల తర్వాత భారత్ టెస్టు సిరీస్ కోల్పోయింది. న్యూజిలాండ్ 3-0తో ఇండియాను క్లీన్ స్వీప్ చేసింది. అలాగే ఆస్ట్రేలియాలో సిరీస్ ను 3-1తో కోల్పోయింది. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్ కు వెళ్లే అర్హతను భారత్ కోల్పోయింది. అలాగే ప్లేయర్ గాను తాను ఈ సిరీస్ లో ఘోరంగా విఫలమయ్యాడు. కెప్టెన్ గా టీమ్ ను లీడ్ చేస్తూ, ఫామ్ కోల్పోవడంతో సిడ్నీలో జరిగిన ఆఖరి టెస్టులో రోహిత్ తనకుతానుగా తప్పుకున్నాడు. ఈ మ్యాచ్ కు జస్ప్రీత్ బుమ్రా సారథ్యం వహించాడు. ఇక ఆ సిరీస్ లో మూడు టెస్టులాడి కేవలం 31 పరుగులు మాత్రమే హిట్ మ్యాన్ చేశాడు. అయితే ఆ తర్వాత నుంచి భారత జట్టు స్థిరపడింది. సొంతగడ్డపై ఇంగ్లాండ్ పై వన్డే సిరీస్ ను క్లీన్ స్వీప్ చేసింది. అలాగే మెగా టోర్నీని నెగ్గింది. అందుకే రోహిత్ సారథ్యంపై నమ్మకముంచి, జట్టు పగ్గాలు అతనికే అప్పజెప్పనున్నారు. 2007లో చివరిసారిగా ఇంగ్లాండ్ లో టెస్టు సిరీస్ నెగ్గిన భారత్, అప్పటి నుంచి మరో సిరీస్ కోసం ఎదురు చూస్తోంది. ఐపీఎల్ చివరివారంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయనున్నారు. అప్పటికే నాకౌట్ మ్యాచ్ లపై స్పష్టత వచ్చే నేపథ్యంలో ఆటగాళ్ల అందుబాటుపై క్లారిటీ వస్తుంది. సిరీస్ లో ఆడబోయే ప్లేయర్ల గురించి ఆయా ఫ్రాంచైజీలకు బోర్డు సమాచారం ఇవ్వనుంది. ఇక సిరీస్ కోసం బీసీసీఐ భారీగానే సన్నాహకాలు చేస్తోంది. టీమిండియా ప్లేయర్లతో ఇండియా-ఏ టీమ్ ను ఏర్పాటు చేసి, రెండు ప్రాక్టీస్ మ్యాచ్ ను ఇంగ్లాండ్ గడ్డపై ఆడించనున్నారు. ప్రాక్టీస్ మ్యాచ్ ల్లో ఆడటం ద్వారా అక్కడి పరిస్థితులకు అలవాటు కావచ్చనేది బీసీసీఐ ఆలోచనగా తెలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులు పాటు జరిగే ఈ మ్యాచ్ లను




కాంటర్ బరీ, నార్తాంప్టన్ లో ఆడతారు. మే 30, జూన్ 6 నుంచి ఈ మ్యాచ్ లు జరుగుతాయి. ఇక జూన్ 20 నుంచి ప్రారంభమయ్యే ఇంగ్లాండ్ పర్యటన 45 రోజులపాటు సాగి, ఆగస్టు ఫస్ట్ వీక్ లో ముగుస్తుంది. ఈ సిరీస్ లో ఇరుజట్లు ఐదు టెస్టులు ఆడుతాయి.

# బీసీసీఐకి బిగ్‌షాక్ తగలబోతోందా?

## ఆదాయంలో భారీగా కోత విధించనున్న ఐసీసీ!!

ప్రపంచంలోనే సంపన్నమైన బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి. ఇప్పుడు బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోంది. ఇకనుంచి ప్రతిఏటా అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి వచ్చే ఆదాయం భారీగా




తగ్గిపోనుంది. వరల్డ్ క్రికెట్ సంఘం ఒత్తిడి మేరకు బీసీసీఐ తాను అందుకుంటున్న సింహ బాగం వాటాను కోల్పోతుంది. ప్రపంచ క్రికెట్లో ఆదాయ పంపిణీలో అసమానతలు ఉన్నాయని..ధనిక బోర్డుకు వచ్చే వాటాను తగ్గించుకోవాలని ప్రపంచ క్రికెట్ సంఘం ఈ మధ్యే ఐసీసీకి సూచన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీసీఐకి సమర్పిస్తున్న 40శాతం వాటాను 10శ్లానికి తగ్గించుకోవాలని సూచించింది డబ్ల్యూసీఏ. అయితే ఈ విషయంపై ఐసీసీ చైర్మన్ జైషా, పాలక మండలి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఐసీసీ తర్వాత ప్రపంచ క్రికెట్లో బీసీసీఐ పెద్దన్నలా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యే పాకిస్తాన్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులను దుబాయ్ లో నిర్వహించడంపై విమర్శలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదాయ అసమానతల గురించి బీసీసీఐ వాటా 30శాతం తగ్గించడం గురించి ప్రపంచ క్రికెట్ సంఘం సూచన చేయడం బీసీసీఐకి ఇప్పుడు మరింత తలనొప్పిగా మారనుంది. 2023లో దాని ఆదాయ నమూనాను సవరించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) 2024 నుండి 2027 వరకు ఏటా %వి%230 మిలియన్ల (రూ. 1960 కోట్లు) అందుకుంటుంది. అది %×జజ% వార్షిక ఆదాయం %వి%600 మిలియన్ల (రూ. 5140 కోట్లు)లో దాదాపు 38.50% అవుతుంది. ఆ సమయంలో ఈ చర్యను చాలా మంది విమర్శించారు. మొత్తం 11 మందిలో మరే ఇతర పూర్తి స్థాయి సభ్యునికి కూడా రెండంకెల వాటా లభించలేదు కాబట్టి. 90 కంటే ఎక్కువ మంది అసోసియేట్ సభ్యులు సంవత్సరానికి దాదాపు %వి%67.50 మిలియన్ల (రూ. 578 కోట్లు) పొందుతారు. ఐసిసి ఆదాయ వాటాను తగ్గించి, నిర్మాణాత్మక మార్పులు చేయాలని డబ్ల్యుసిఎ తెలిపింది. %జుర్రాచీఎతీఱఎఱఅటశీ% ప్రకారం, %ఔజూా, ×జజ%ని %దీజజ×% ఆదాయ వాటాను 40% (ఖచ్చితంగా 38.50) నుండి 10%కి తగ్గించాలని కోరుతోంది. వారు ప్రస్తుత నమూనాను అధ్యయనం చేశారు. %×జజ% ఉత్పత్తి చేసే మొత్తం ఆదాయంలో 70% సంవత్సరంలో కేవలం మూడు నెలల్లోనే సంపాదిస్తున్నట్లు కనుగొన్నారు. ఇంకా, బిగ్ 3 (భారతదేశం, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా) దేశాలు మొత్తం ఆదాయంలో 83% పంచుకున్నాయని వారు తెలిపారు. ఐసిసి ఆటను ఎలా చూస్తుందో ఆధునీకరించే తాత్కాలిక స్వతంత్ర ప్రపంచ సంస్థను ఏర్పాటు చేయాలని వారు సూచిస్తున్నారు. టెస్టులలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ క్రికెట్‌లోని ఇతర ఫార్మాట్లలో కూడా ప్రమోషన్, బహిష్కరణ వ్యవస్థను తీసుకురావాలని %ఔజూా% కోరుకుంటోంది. ఐసిసి కూడా అదే చేయాలని కోరుకుంటుందని చర్చలు జరిగాయి.




# ఇండియా-ఏ తరఫున ఆడనున్న కోహ్లి, రోహిత్ శర్మ!

టీమిండియా ఆటగాళ్లంతా ప్రస్తుతం ఐపీఎల్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రతీ రోజు మ్యాచ్‌తో క్రికెట్ ఫ్యాన్స్ కూడా ఐపీఎల్ ఫీవర్‌తో ఊగిపోతుండగా.. మరోవైపు బీసీసీఐ ఓ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలను ఇండియా-ఏ తరఫున ఆడాల్సిందిగా కోరే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. అదేంటి.. ఈ దిగ్గజ క్రికెటర్లు ఎందుకు ఇండియా-ఏ జట్టు తరఫున ఆడాలి? అని అనుకుంటున్నారా? అందుకు ఓ కారణం ఉంది. ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమిండియా ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల లాంగ్ సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 20 నుంచి ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది.2025-27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ ఈ సిరీస్ నుంచి ప్రారంభం అవుతుంది. డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎంతో కీలకమైన ఈ సిరీస్‌లో టీమిండియా ఎలాగైన మంచి ప్రదర్శన చేయాలని బీసీసీఐ భావిస్తోంది. అందుకోసమే ఈ సిరీస్ కోసం భారత ఆటగాళ్లను రెడీ చేసేందుకు బీసీసీఐ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఈ సిరీస్‌కు ముందు, ఇండియా-ఏ జట్టును మే 30 నుండి రెండు టూర్ మ్యాచ్‌ల కోసం ఇంగ్లండ్ కు పంపనుంది. మొదటి నాలుగు రోజుల మ్యాచ్ మే 30 నుండి కాంటర్‌బరీలోని సెయింట్ లారెన్స్‌లోని స్పిట్‌ఫైర్ గ్రౌండ్‌లో జరుగుతుంది. రెండవ మ్యాచ్ ఒక వారం తర్వాత జూన్ 6న నార్తాంప్టన్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. ఈ రెండింటిలో తొలి మ్యాచ్‌లో ఇండియా-ఏ జట్టులో సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఉండే ఛాన్స్ ఉంది. రెడ్ బాల్ క్రికెట్‌లో గత కొంతకాలంగా ఈ సీనియర్ క్రికెటర్లు సరైన ప్రదర్శన చేయలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లి ఒక సెంచరీ చేసినప్పటికీ.. పెద్దగా ప్రభావం చూపలేదు. కేవలం 23.75 యావరేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇక రోహిత్ అయితే దారుణంగా విఫలం అయ్యాడు. ఒక మ్యాచ్‌కు తనే స్వయంగా దూరంగా ఉన్నాడు. వీరిద్దరూ ఇంగ్లండ్ సిరీస్‌లో ఎంతో కీలకం. వీరిని ఫామ్‌లోకి తీసుకొచ్చేందుకే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ ప్లే ఆఫ్స్ 20, 21, 23 తేదీల్లో జరగనున్నాయి. అలాగే ఫైనల్ మే 25న జరుగుతోంది. ఒక వేళ ముంబై, ఆర్సీబీ ఫైనల్‌కు చేరితే.. రోహిత్, కోహ్లి బిజీ షెడ్యూల్‌తో తీవ్ర ఇబ్బంది పడే అవకాశం ఉంది. మరి దీన్ని బీసీసీఐ ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

# ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది

## సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్




**ఐపీఎల్ 2025లో భాగంగా మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమవుతోంది. సీఎస్కే - ఆర్సీబీ జట్లు హెూరాహెూరీగా తలపడనున్నాయి. ఈ సందర్భంగా సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. మ్యాచుకు ముందు కీలక కామెంట్స్ చేశాడు. ఆర్సీబీ స్టార్ విరాట్ కోహ్లితో తలపడితే ఎలా ఉంటుందో వివరించాడు.**

జియోస్టార్ స్టార్ నహీ ఫార్‌లో రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ.. "ఆర్సీబీతో మ్యాచ్ ఆడేందుకు నిజంగా ఎక్సైటింగ్ గా ఉన్నాను. ముఖ్యంగా ఆర్సీబీ కొత్త కెప్టెన్ రజత్ పటీదార్ పై ఆడేందుకు రెడీగా ఉన్నాను. రజత్ పటీదార్ ను సారథిగా ఎంపిక చేసి ప్రకటించినప్పుడు వెంటనే నేను అతడికి మెసేజ్ చేసి అభినందించాను. మేం గత కొన్నేళ్లుగా మంచి స్నేహితులుగా ఉన్నాం. ఒకరినొకరు బాగా తెలుసు. పైగా ఆర్సీబీ బలమైన జట్లలో ఒకటి." అని చెప్పుకొచ్చాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లితో తలపడటం ఎలా ఉంటుందో వివరించాడు సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్. "వాళ్లు ప్రతిఏడాది గొప్పగానే చేస్తారు. ఈ ఏడాది కూడా గొప్పగానే ప్రారంభించారు. అయితే ప్రత్యర్థి జట్టులో విరాట్ కోహ్లి ఉంటే, బరిలోకి దిగి ఆడుతుంటే, అతడితో మరింత తలపడాలనే ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుంది. చాలా కాలం నుంచి అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ఆర్సీబీ, దేశం తరఫున నిలకడగా అద్భుతంగా ఆడుతున్నాడు. కాబట్టి ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది. అందుకే ముంబయి ఇండియన్స్ తర్వాత మేం అత్యంత ఎక్కువ ఆసక్తిగా ఎదురుచూసే రెండో మ్యాచ్ ఇదే" అని రుతురాజ్ పేర్కొన్నాడు.




# ఒక్క తప్పిదమే మా ఓటమిని శాసించింది

## రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమిని శాసించిందని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అన్నాడు. అదనంగా 20 పరుగులు చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో గౌహతి వేదికగా జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రియాన్ పరాగ్.. ప్రణాళికలను అమలు చేయలేకపోయామని చెప్పాడు. క్వింటన్ డికాక్ అసాధారణ బ్యాటింగ్‌తో తమ విజయవకాశాలను దెబ్బ తీసాడన్నాడు.'ఈ వికెట్‌పై 170 పరుగులు మంచి స్కోర్. మేం 170 పరుగుల లక్ష్యంగా బ్యాటింగ్ చేశాం. ఈ వికెట్ గురించి తెలిసే నేను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాను. కానీ మేం 20 పరుగులు తక్కువగా చేశాం. బౌలింగ్‌లో క్వింటన్ డికాక్‌ను త్వరగా ఔట్ చేయాలనేది మా ప్లాన్. కానీ అది జరగలేదు. దాంతో మేం మిడిల్ ఓవర్లలో అతన్ని ఔట్ చేయాలని ప్రయత్నించాం. కానీ అతను అసాధారణ బ్యాటింగ్‌తో విజయాన్ని లాగేసుకున్నాడు. అతనికి హ్యాట్సాఫ్. నేను నెంబర్ 3లో బ్యాటింగ్ చేయడం సంతోషంగా ఉంది. గతేడాది నేను నాలుగో స్థానంలో ఆడాను. చాలా సంతోషంగా ఆ బాధ్యతను నిర్వర్తించాను.ఈ ఏడాది మా టీమ్‌మేనేజ్‌మెంట్ మూడో స్థానంలో ఆడాలని చెప్పింది. కాబట్టి జట్టు కోరుకున్న స్థానంలో బ్యాటింగ్ చేసేందుకు నేను ప్రొఫెషనల్‌గా సిద్ధంగా ఉండాలి. ఈ విషయంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. గతేడాదితో పోలిస్తే.. ఈ సారి మా జట్టు చాలా యంగ్‌గా ఉంది. సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉంది. మేం మెరుగైన ప్రదర్శన చేస్తున్నా.. సమష్టిగా రాణించడంలో విఫలమవుతున్నాం. మేం కలిసి కట్టుగా రాణిస్తే ఫలితాలు మాకు అనుకూలంగా వస్తాయి. మేం తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుంటాం. మళ్లీ రిపీట్ కాకుండా చూసుకుంటాం. ఫ్రెష్ మైండ్‌సెట్‌తో చెన్నైలో అడుగుపెడుతాం.'అని రియాన్ పరాగ్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 151 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్(28 బంతుల్లో 5 ఫోర్లతో 33), యశస్వి జైస్వాల్(24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 29) టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేకేఆర్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(2/17), మొయిన్ అలీ(2/23), హర్షిత్ రాణా(2/36), వైభవ్ అరోరా(2/33) రెండేసి వికెట్లు తీయగా.. స్పెన్సర్ జాన్సన్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం కేకేఆర్ 17.3 ఓవర్లలో 2 వికెట్లకు 153 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. క్వింటన్ డికాక్(61 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 97 నాటౌట్) , అంగ్‌క్రిష్ రఘువంశీ(17 బంతుల్లో 2 ఫోర్లతో 22 నాటౌట్) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో వానిందు హసరంగా ఒక్కడే వికెట్ తీసాడు.

# #చిరుఅనిల్ లాక్డ్ & లోడెడ్

'సంక్రాంతికి వస్తున్నాం'తో మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి తన నెక్స్ట్ బిగ్ స్క్రీన్ షో కోసం రెడీ అవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవితో కొలాబరేట్ అవుతున్నారు. తన అద్భుతమైన కామిక్ టైమింగ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు పేరుపొందిన అనిల్ రావిపూడి, కామెడీ, ఎమోషన్, యాక్షన్‌ను బ్లెండ్ చేసే స్క్రిప్ట్‌తో చిరంజీవిని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పాత్రలో ప్రజెంట్ చేయనున్నారు. ప్రతిష్టాత్మక షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి సాహు గారపాటి నిర్మించే ఈ చిత్రం పండగ వైబ్స్, ఎమోషన్స్, అనిల్ రావిపూడి ట్రేడ్‌మార్క్ వినోదంతో ఈ చిత్రం హెల్తీ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా ఉండనుంది.



# చిరుఅ నిల్ కోసం అంతా లాక్, లోడ్ అ య్యింది. అనిల్ రావిపూడి చిరంజీవికి ఫైనల్ నరేషన్ వినిపించారు. స్క్రిప్ట్‌తో థ్రిల్ అయ్యారు మెగాస్టార్. వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మెగాస్టార్ ఆశీస్సులు లభించడంతో, ఈ చిత్ర బృందం ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో వర్క్ చేస్తోంది, గ్రాండ్ లాంచ్ కు ముందే మిగిలిన నటీనటులు, సిబ్బందిని ఖరారు చేయనున్నారు.

ఈ చిత్రానికి ప్లే ఫుల్ ట్విస్ట్ ని జోడిస్తూ, చిరంజీవి శంకర్ వరప్రసాద్ పాత్రను పోషిస్తున్నారు. మెగాస్టార్ అసలు పేరు కొణిదెల శివ శంకర వరప్రసాద్. చిరంజీవి పూర్తి స్థాయి కామెడీ అవతార్ లో కనిపిస్తారు, తన ఎఫర్ట్ లెస్ చార్మ్ తో అలరించబోతున్నారు.

అనిల్ రావిపూడి, చిరంజీవిల కాంబో ఎంటర్ టైన్మెంట్ ని రీడిఫైన్ చేయనుంది. ఎప్పటికీ గుర్తుండిపోయే నవ్వుల వినోదాన్ని అందిస్తుంది. ఈ మెగా ఎంటర్ టైనర్ కి సంబధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు.



# 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' కూల్, బ్రీజీ ఫస్ట్ లుక్ రిలీజ్

మత్తువదలరా, సూపర్ హిట్ సిరీస్ వికటకవిలో తన అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న హీరో నరేష్ అగస్త్య తన నెక్స్ట్ ప్రాజెక్ట్ సైన్ చేశారు– విపిన్ దర్శకత్వంలో సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై ఉమా దేవి కోట నిర్మించిన ఈ మూవీ కంటెంట్–రిచ్ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా.

కూల్, బ్రీజీ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ను రివిల్ చేశారు. ఈ సినిమాకు 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' అనే ప్లజెంట్ టైటిల్ పెట్టారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో నరేష్ అగస్త్య చీర్ ఫుల్ అవతార్‌లో ఆకట్టుకున్నారు. రబియా ఖటూన్ ఛార్మింగ్ గా కనిపించింది. వారి మధ్య పొగమంచు కొండ ప్రాంతం, ప్రశాంతమైన నేపథ్యం మధ్య ఉంచబడిన గిటార్ మూవీ మ్యూజిక్ బ్యాక్ డ్రాప్ ని సూచిస్తుంది. ఇది లవ్, డ్రీమ్స్, బ్యూటీఫుల్ కథని తెలియేస్తోంది. సుమన్, ఆమని ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు.
ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మోహన కృష్ణ సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి, వెటరన్ తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్.
మేఘలు చెప్పిన ప్రేమ కథ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌తో చాలా క్యురియాసిటీ క్రియేట్ చేసింది.
సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్–ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలో సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేస్తారు.

# VB ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫిల్మ్ అండ్ టీవీ డైరెక్టరీ 2025 & డిజిటల్ మీడియా అవార్డ్స్


డిజిటల్ మీడియా రంగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన వారిని సత్కరించేందుకు నిర్వహించిన 'VB ఎంటర్‌టైన్‌మెంట్స్ డిజిటల్ మీడియా అవార్డ్స్–2025' వేడుక . ఈ వేడుకలో డిజిటల్ మీడియా రంగంలో వివిధ విభాగాల్లో విజేతలు అవార్డులు అందుకున్నారు. VVK సంస్థ సమర్పణలో వీబి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 'VB ఎంటర్టైన్మెంట్స్' అధినేత ఇంకా 'ఈసీ మెంబర్ ఆఫ్ మా' అయిన విష్ణు బొప్పన ఫౌండర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విజేతలు అవార్డులు అందుకుని, తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విజేతలకు సీనియర్ ప్రొడ్యూసర్ అంబికా కృష్ణ గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందాయి. ఈ నేపథ్యంలో అంబికా కృష్ణ గారు మాట్లాడుతూ.. విజేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రింట్ మీడియా కంటే డిజిటల్ మీడియా ఇంకా బాగా అభివృద్ధి చెందింది అన్నారు. డిజిటల్ మీడియా ప్రజలకు ఇంకా ఎన్నో మంచి వార్తలు ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. అలాగే విష్ణు గారి గురించి కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. ఆయన చేసిన మంచి పనులని తెలియజేశారు. గత 10



సంవత్సరాల నుంచి చిన్న పిల్లలకు విష్ణు ఎన్నో విధాలుగా సాయపడ్డారని గుర్తు చేశారు. అనాధ పిల్లలకు అండగా నిలిచారని అన్నారు. అలాగే ప్రతి సంవత్సరం కూడా వీబి ఎంటర్టైన్మెంట్స్ ద్వారా సోషల్ ఎవెర్నెస్ కల్పించిన వారికి అవార్డులు ఇవ్వడాన్ని అభినందించారు.
అనంతరం విష్ణు గారు మాట్లాడుతూ.. ముఖ్య అతిధులుగా విచ్చేసిన పెద్దలు అంబికా కృష్ణ, KS రామారావు గార్లకు కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ప్రతి సంవత్సరం పేద పిల్లలకి సాయం చెయ్యడానికి తనకి తోడుగా వస్తున్న స్పాన్సర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.
విజేతల వివరాలు:
రవి శంకర్ (తెలుగు వన్) – బెస్ట్ ఆల్ టైమ్ రికార్డ్ ఛానల్ అవార్డు
సుమన్ (సుమన్ టీవీ) – బెస్ట్ డిజిటల్ మీడియా ఛానల్ అవార్డు
జాఫర్ (ఇట్లు మీ జాఫర్) – టీఎన్ఆర్ మెమోరియల్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు
రోహిత్ (ఆర్‌టీవీ) – బెస్ట్ పాపులర్ యాంకర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు
ప్రభు (సుమన్ టీవీ) – బెస్ట్ డిజిటల్ మీడియా సీనియర్ జర్నలిస్ట్ అవార్డు
వీఎస్ఎన్ మూర్తి (గ్రేట్ ఆంధ్ర) – బెస్ట్ డిజిటల్ మీడియా సీనియర్ జర్నలిస్ట్ అవార్డు
నాగరాజు (ఇట్స్ యూ టీవీ) – బెస్ట్ డిజిటల్ మీడియా సీనియర్ జర్నలిస్ట్ అవార్డు
అంజలి (ఐడ్రీమ్) – బెస్ట్ డిజిటల్ మీడియా సీనియర్ జర్నలిస్ట్ అవార్డు
బీఎస్ (ఎస్ టాక్ షో) – బెస్ట్ డిజిటల్ మీడియా యాంకర్ (మేల్) అవార్డు
స్వప్న (ఐడ్రీమ్) – బెస్ట్ డిజిటల్ మీడియా యాంకర్ (ఫిమేల్) అవార్డు
వంశీ కూరపాటి(రా టాక్స్ విత్ వీకే) – బెస్ట్ డిజిటల్ మీడియా క్రియేటివ్ యాంకర్ (మేల్) అవార్డు
నీరుపమ (సుమన్ టీవీ) – బెస్ట్ డిజిటల్ మీడియా క్రియేటివ్ యాంకర్ (ఫిమేల్) అవార్డు
నిఖిల్ విజయేంద్ర సింహ – బెస్ట్ డిజిటల్ మీడియా పాడ్‌కాస్ట్ యాంకర్ అవార్డు
గీతాంజలి (సుమన్ టీవీ) – బెస్ట్ డిజిటల్ మీడియా డివోషనల్ యాంకర్ అవార్డు
డాక్టర్ నాగేశ్వరావు పూజారి – బెస్ట్ డిజిటల్ లైఫ్ కౌన్సెలర్ (మేల్) అవార్డు
రమ్య కుమారి అకుల – బెస్ట్ డిజిటల్ లైఫ్ కౌన్సెలర్ (ఫిమేల్) అవార్డు
రమేష్ చందు (బాక్స్ ఆఫీస్) – బెస్ట్ డిజిటల్ వీక్లీ అవార్డు
బ్రదర్ షఫీ – బెస్ట్ డిజిటల్ మీడియా మోటివేటర్ అవార్డు
క్రాంతి (కేఆర్ టీవీ) – బెస్ట్ డిజిటల్ మీడియా ట్రెండింగ్ యాంకర్ (మేల్) అవార్డు
జాస్మిన్ (జేఆర్ 7 మీడియా) – బెస్ట్ డిజిటల్ మీడియా ట్రెండింగ్ యాంకర్ (ఫిమేల్) అవార్డు
తేజస్వి సజ్జ – బెస్ట్ విమెన్ పీఆర్ఓ అవార్డు
కునపరెడ్డి అనిల్ (బ్రాండ్ మల్టీమీడియా) – బెస్ట్ డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్ ఏజెన్సీ అవార్డు
ఇక ఈ కార్యక్రమానికి స్పాన్సర్‌లుగా 'ఎస్ఆర్ఆర్', 'శ్రీ విజయ గణపతి ఎవెన్యూస్', 'ముకుంద జ్యువెలరీ', 'వాకృతి ఇన్ఫ్రా', 'ప్రోసిఫ్', 'కనక వస్త్ర సిల్క్స్', 'Hygi హెల్త్ ఫుడ్స్', 'బ్రాండ్ మల్టీమీడియా', 'అంబిక' వంటి సంస్థలు వ్యవహరించాయి.డిజిటల్ మీడియా రంగంలో కృషి చేస్తున్న వారిని ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ అవార్డ్స్ వేడుక, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహాన్ని నింపేలా చేసిందని నిర్వాహకులు తెలిపారు.

# 'పెద్ది' ఫస్ట్ లుక్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన 16వ చిత్రంతో వెండితెరపై తుపాను సృష్టించటానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత, ఉప్పెన ఫేమ్..దర్శకుడు బుచ్చిబాబు సానా రూపొందిస్తోన్న చిత్రంతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ పాన్–



ఇండియా సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తోంది, సుకుమార్ రైటింగ్స్ సృజనాత్మక శక్తి కూడా తోడవుతుంది. ఈ హ్యూజ్ బడ్జెట్ మూవీని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

నిజమైనత తుపాను రాక మునుపే మేకర్స్ దాని రాకను తెలియజేసేలా ప్రీ లుక్‌ను విడుదల చేసి సినిమాపై అందరిలో ఆసక్తిని మరింతగా పెంచారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సినిమా టైటిల్‌ను 'పెద్ది' అని అనౌన్స్ చేశారు. ఈ టైటిల్ రామ్ చరణ్ పాత్రలోని శక్తి, గాంభీర్యాన్ని సంపూర్ణంగా, గొప్పగా తెలియచేస్తోంది.

'పెద్ది' సినిమా కోసం రామ్ చరణ్ అందరూ ఆశ్చర్యపోయి చూసేలా తన లుక్‌ను రగ్గ్‌గా మార్చుకోవటం విశేషం. ఈ రా క్యారెక్టర్‌లో నటించటానికి ఆయన స్టార్ ఇమేజ్‌ను పక్కకు పెట్టి ఇంటెన్స్, రియల్‌గా కనిపించే ప్రయత్నం చేశారు. ఇది వరకు రామ్ చరణ్ కనిపించనటువంటి సరికొత్త లుక్ ఇది. పదునైన చూపులు, గజిబిజి జుట్టు, గుబురు గడ్డం, ముక్కుకి రింగు, మాసిన బట్టలు, సిగరెట్ తాగుతూ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించే అవతార్‌లో కనిపిస్తున్నారు చరణ్. మరో పోస్టర్‌ను గమనిస్తే పాత క్రికెట్ బ్యాట్‌ను పట్టుకుని ఫ్లడ్ లైట్ వెలుతురులో ఓ గ్రామంలోని స్టేడియంలో నిలుచుని ఉన్నాడు. ఈ రెండు పోస్టర్స్ సినిమాలో హీరో పాత్ర నేపథ్యాన్ని, కథ, కథనం.. గ్రామీణ వాతావరణంలోని తీవ్రత, నాటకీయత సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి.

డైరెక్టర్ బుచ్చిబాబు సానా రామ్ చరణ్ పాత్రను ఎంతో జాగ్రత్తగా రూపొందించినట్లు పోస్టర్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. తను చెప్పాలనుకున్న విషయాలను పోస్టర్స్ రూపంలో చూపెట్టారు. హీరో రా క్యారెక్టర్ తన పాత్రలోని ఇతర భావాలను చెప్పేలా పోస్టర్స్‌ను డిజైన్ చేశారు. రామ్ చరణ్ తన పాత్రకు ప్రామాణికతను తీసుకురావడానికి.. బుచ్చిబాబు ఏదో కొత్తదనాన్ని సృష్టించేందుకు.. తమ నిబద్ధతను చూపిస్తున్నారు.

'పెద్ది' చిత్రం భారీ స్థాయిలో, అన్‌కాంప్రమైజ్డ్ బడ్జెట్‌తో, అత్యాధునిక సాంకేతికతతో, అద్భుతమైన దృశ్యం తో, ప్రపంచ స్థాయి నిర్మాణ విలువలతో రూపొందుతోంది. సినిమాలోని డెప్త్, భారీతనం గొప్పతనం అభిమానులను, సినీ పరిశ్రమలోని వారిని ఆకర్షిస్తోంది. ప్రేక్షకులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యే ఓ అనుభవాన్ని సినిమాను అందించటానికి సిద్ధమవుతోంది.

ఇతర చిత్ర పరిశ్రమల్లోని గొప్ప నటీనటులు ఈ సినిమాలో వర్క్ చేస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ కరుణడ చక్రవర్తి శివ రాజ్‌కుమార్ ఇందులో కీలక పాత్రలో నటిస్తుండగా, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. అలాగే జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర ప్రముఖ పాత్రల్లో మెప్పించనున్నారు.

సాంకేతిక విభాగానికి వస్తే ఆస్కార్ విజేత ఎ.ఆర్.రెహమాన్ తనదైన బాణీలతో మరుపురాని సంగీతాన్ని అందిస్తారనటంలో సందేహం లేదు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు సన్నివేశాలకు తన సినిమాటోగ్రఫీతో ప్రాణం పోస్తుండగా, మరో జాతీయ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్‌గా వర్క్ చేస్తుండగా అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

'పెద్ది' సినిమాపై అనౌన్స్మెంట్ రోజు నుంచే అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఈ అంచనాలను మరో లెవల్‌కు తీసుకెళ్లాయి. భారీ తారాగణం, సాంకేతిక నిపుణుల బృందం కలయికలో రూపొందుతోన్న ఈ చిత్రం గొప్ప చిత్రంగా అందరినీ మెప్పించనుంది.

# ఘనంగా 'మ్యాడ్ స్క్వేర్' ప్రీ రిలీజ్ వేడుక

## ఇలాంటి సినిమాలు ఆరోగ్యానికి చాలా మంచిది: 'మ్యాడ్ స్క్వేర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో అక్కినేని నాగచైతన్య

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందిన 'మ్యాడ్ స్క్వేర్'పై భారీ అంచనాలు ఉన్నాయి. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. ఈ వేసవికి వినోదాల విందుని అందించడానికి 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 28న థియేటర్లలో అడుగుపెడుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు విశేషంగా ఆకట్టుకొని.. ఈ సినిమా సంచలన విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని కలిగించాయి. బుధవారం సాయంత్రం ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో వైభవంగా నిర్వహించారు. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుకలో ప్రముఖ దర్శకులు మారుతి, వెంకీ అట్లూరితో పాటు చిత్ర బృందం పాల్గొంది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ, "మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్ చూశాను. అది మ్యాడ్ స్క్వేర్ కాదు, మ్యాడ్ మ్యాక్స్. ట్రైలర్ చాలా బాగుంది. నాకు ఈ వేడుకకు రావడం సంతోషంగా ఉంది.



నేను మ్యాడ్ సినిమాలోని కామెడీ సీన్స్ చూస్తూ, ఒత్తిడిని దూరం చేసుకుంటూ ఉంటాను. ఇలాంటి సినిమాలు ఆరోగ్యానికి చాలా మంచిది. డల్ గా ఉన్నప్పుడు మ్యాడ్ లాంటి సినిమా చూడమని డాక్టర్లు కూడా సూచించాలనేది నా అభిప్రాయం. ఇలాంటి సినిమాలు చూడటం వల్ల.. ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి సరదాగా గడిపేలా చేస్తాయి. ఫ్రెండ్ షిప్ ని స్ట్రాంగ్ చేస్తాయి. కొత్త ఫ్రెండ్స్ ని పరిచయం చేస్తాయి. మ్యాడ్ లాంటి సినిమాలు రావడం సంతోషంగా ఉంది. మ్యాడ్ సినిమాతో ఈ ముగ్గురు హీరోలు స్టార్స్ అయిపోయారు. ప్రతి ఇంట్లో ఒక కుటుంబ సభ్యుడిలా వీళ్ళ పేర్లను గుర్తు పెట్టుకుంటారు. కామెడీ చేయడం అనేది చాలా కష్టం. నార్నె నితిన్, రామ్, సంగీత్ లో ఆ టాలెంట్ ఉంది కాబట్టే ఇంత నవ్వించగలిగారు. ఒక స్టోరీ డిస్కషన్ లో దర్శకుడు కళ్యాణ్ తో కూర్చున్నప్పుడు ఆయన నేరేషన్ కే పడిపడి నవ్వాను. ఇక ఈ సినిమా ఎలా ఉంటుందో ఊహించగలను. నా ఫేవరెట్ డీఓపీ శామ్‌దత్ గారు ఈ సినిమాకి పనిచేశారు. నిర్మాతగా హారిక మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. నాది, నాగవంశీ జర్నీ ప్రేమమ్ తో మొదలైంది. తన ధైర్యమే నాగవంశీని ఇంతదూరం తీసుకొచ్చింది. దర్శకులకు, నటులకు ఎంతో ధైర్యాన్ని ఇస్తూ వరుస విజయాలు అందుకుంటున్నారు. అలాగే నిర్మాత చినబాబు గారు అంటే నాకు ఎంతో ఇష్టం. మ్యాడ్ స్క్వేర్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మంచి ఓపెనింగ్స్ వచ్చి, సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. మ్యాడ్ 2 మాత్రమే కాదు, మ్యాడ్ 100 కూడా రావాలని కోరుకుంటున్నాను. టీం అందరికీ ఆల్ ది బెస్ట్." అన్నారు.

దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ, "నేను మ్యాడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి కూడా వచ్చాను. ఆ సమయంలో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ పేర్లు అప్పుడప్పుడే తెలుస్తున్నాయి. కానీ, ఇప్పుడు ఈ ముగ్గురు ప్రతి కుటుంబానికి చేరువయ్యారు. ముగ్గురు కలిసి సినిమాని బాగా ప్రమోట్ చేశారు. ఈ సినిమాలో కొన్ని సీన్స్ చూసి నేను పగలబడిన వ్వాను. హారిక మొదటి సినిమాతోనే పెద్ద హిట్ కొట్టారు. ఇప్పుడు రెండో సినిమాతో ఇంకా పెద్ద హిట్ అందుకుంటారనే నమ్మకం ఉంది. భీమ్స్ గారు స్వరపరిచిన పాటలు పెద్ద హిట్ అయ్యాయి. మ్యాడ్ స్క్వేర్ సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరికీ ఆల్ ది బెస్ట్." అన్నారు.

దర్శకుడు మారుతి మాట్లాడుతూ, "సమ్మర్ లో మ్యాడ్. సరైన సమయంలో సరైన సినిమాని తీసుకురావడం అంటే ఇదేనేమో. మ్యాడ్ చూసినప్పుడు.. కొత్త డైరెక్టర్ చాలా బాగా చేశాడు, మంచి టైమింగ్ ఉంది అనుకున్నాను. కళ్యాణ్ లాంటి డైరెక్టర్స్ రావాలి. ఇలాంటి మంచి మంచి సినిమాలు తీయాలి. చిన్న సినిమాలు క్వాలిటీ సినిమాలు మిస్ అవుతున్నాం. అలాంటి సమయంలో ఒక చిన్న సినిమాని ఇంత క్వాలిటీగా తీస్తున్న నాగవంశీకి ముందుగా కంగ్రాట్స్ చెప్పాలి. నా సినిమాతోనే సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మొదలైంది. ఈ బ్యానర్ లో పనిచేయాలని అందరూ అనుకునే స్థాయికి సితార ఎదిగినందుకు నాకు సంతోషంగా ఉంది. చినబాబు గారి బ్లెస్సింగ్స్ తో నాగవంశీ మంచి మంచి సినిమాలు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి పని చేసిన ప్రతి ఒక్కరికీ అడ్వాన్స్ కంగ్రాట్స్. ఎందుకంటే సినిమా ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ వేసవిలో ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని ఈ సినిమా అందిస్తుందని కోరుకుంటున్నాను. టీం అందరికీ ఆల్ ది బెస్ట్." అన్నారు.

నిర్మాత హారిక సూర్యదేవర మాట్లాడుతూ, "మమ్మల్ని సపోర్ట్ చేయడానికి మీడియాకి, ఈ ఈవెంట్ ని వీక్షిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మా వేడుకకు నాగచైతన్య గారు, మారుతి గారు, వెంకీ అట్లూరి గారు అతిథులుగా రావడం సంతోషంగా ఉంది. ఒక కామెడీ సీన్ తీసి నవ్వించడం కష్టం. అలాంటిది మా దర్శకుడు కళ్యాణ్ శంకర్ గారు రెండు కామెడీ సినిమా తీసి ఫ్రాంచైజ్ రన్ చేసున్నారంటే గ్రేట్. డీఓపీ శామ్‌దత్ గారు మంచి విజువల్స్ ఇచ్చారు. ఎడిటర్ నవీన్ నూలి గారు తన ఎక్స్‌పీరియన్స్ తో ఫుల్ ఎంటర్టైనింగ్ గా ఉండేలా సినిమాని మలిచారు. భీమ్స్ సిసిరోలియో గారు అద్భుతమైన సంగీతం అందించారు. ఆయన సంగీతం వల్లే మ్యాడ్ స్క్వేర్ పై ఈ స్థాయి అంచనాలు ఏర్పడ్డాయి. నార్నె నితిన్ లో మంచి ప్రతిభ ఉంది. ఈ సినిమాతో హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంటారు. మొదటి భాగంతో ప్రేక్షకుల ప్రేమను గెలుచుకున్న సంగీత్ శోభన్, రెండో భాగంతో కూడా పొందుతాడు. రామ్ నితిన్ సినిమాకి పాజిటివ్ ఎనర్జీ తీసుకొస్తాడు. నేపథ్య సంగీతం అందించిన తమన్ ప్రత్యేక కృతజ్ఞతలు. నన్ను సపోర్ట్ చేసిన మా నాన్నగారు చినబాబు గారికి, మా అన్నయ్య నాగవంశీ గారికి ధన్యవాదాలు. మా సినిమాకి పని చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్." అన్నారు.

కథానాయకుడు నార్నె నితిన్ మాట్లాడుతూ, " ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన నాగచైతన్య గారికి థాంక్స్. ఏడాదిన్నర క్రితం మేము మ్యాడ్ సినిమాతో వచ్చాము. అప్పుడు మా పేర్లు కూడా ఎవరికీ సరిగా తెలియదు. అయినా మా సినిమాని పెద్ద హిట్ చేశారు. మా దేవుళ్ళు ప్రేక్షకులే. ఇప్పుడు మిమ్మల్ని ఇంకా ఎంటర్టైన్ చేయడానికి మ్యాడ్ స్క్వేర్ తో వస్తున్నాం. మా దర్శకుడు కళ్యాణ్ శంకర్ గారికి సినిమా అంటే చాలా పిచ్చి ఉంది. అందుకే దానిని మ్యాడ్ అనే సినిమా టైటిల్ తో చూపిస్తున్నారు.
నన్ను నమ్మి, నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు కళ్యాణ్ గారికి, చినబాబు గారికి, నాగవంశీ గారికి, హారిక గారికి ధన్యవాదాలు. డీఓపీ శామ్‌దత్ గారు మమ్మల్ని అందంగా చూపించారు. భీమ్స్ సిసిరోలియో గారు అద్భుతమైన సంగీతం అందించారు. ఈ సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరికీ థాంక్స్." అన్నారు.

కథానాయకుడు సంగీత్ శోభన్ మాట్లాడుతూ, "నాగచైతన్య గారు ఎప్పుడూ పాజిటివ్ గా ఉంటారు. ఆయన ఈ వేడుకకు రావడం సంతోషంగా ఉంది. జూనియర్ ఎన్టీఆర్ గారు మా టీజర్ చూసి ఎంజాయ్ చేయడంతో మాలో కాన్ఫిడెన్స్ పెరిగింది. థాంక్యూ సో మచ్ తారక్ అన్న. ఈ వేడుకకు హాజరైన వెంకీ అట్లూరి గారికి, మారుతి గారికి థాంక్స్. చినబాబు గారు, నాగవంశీ గారు, హారిక గారు మాకు ఎంతో సపోర్ట్ చేశారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ గారు మిక్సింగ్ పనులుండి రాలేకపోయారు. సక్సెస్ మీట్ కి వస్తారు. మాతో పాటు విడుదలవుతున్న నితిన్ గారి 'రాబిన్ హుడ్' కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నాను." అన్నారు.

కథానాయకుడు రామ్ నితిన్ మాట్లాడుతూ, "ముందుగా ముఖ్య అతిథిగా వచ్చిన నాగచైతన్య గారికి, అలాగే మారుతి గారికి, వెంకీ అట్లూరి గారికి థాంక్స్. సినిమా మీద నాకున్న ప్రేమ, అభిమానం, గౌరవం నన్ను ఇక్కడివరకు తీసుకొచ్చాయి. అలాంటి సినిమాని నాకు పరిచయం మా అమ్మకి, సినిమాల్లోకి వస్తానంటే నన్ను ప్రోత్సహించిన నాన్నకి, అలాగే నన్ను సపోర్ట్ చేసిన మా మావయ్యకి రుణపడి ఉన్నాను. నిహారిక గారు నిర్మించిన 'హలో వరల్డ్' అనే సిరీస్ చూసి, నన్ను నమ్మి 'మ్యాడ్'లో మనోజ్ పాత్ర చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలు చినబాబు గారికి, నాగవంశీ గారికి, హారిక గారికి జీవితాంతం రుణపడి ఉంటాను. నన్ను గైడ్ చేసిన దర్శకుడు కళ్యాణ్ శంకర్ గారికి ధన్యవాదాలు. ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నన్ను, ఇంతలా ఆదరిస్తున్న ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. " అన్నారు.

నటి రెబా మోనికా జాన్, "స్వాతి రెడ్డి పాట ద్వారా ఈ సినిమాలో భాగం కావడం సంతోషంగా ఉంది. పాటకు మంచి ఆదరణ లభించింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ చిత్రం మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను." అన్నారు.

నటుడు విష్ణు ఓఐ మాట్లాడుతూ, "ఈ సినిమాని నిర్మించి, దర్శకుడు కళ్యాణ్ శంకర్ గారికి, మాకు బ్యాక్ బోన్ గా నిలిచిన నిర్మాతలు నాగవంశీ గారికి, హారిక గారికి కృతజ్ఞతలు. ఈ సినిమా షూటింగ్ ఎంతో సరదాగా జరిగింది. మార్చి 28న థియేటర్లలో మ్యాడ్ స్క్వేర్ చూడండి.. మీ అందరికీ నచ్చుతుంది." అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756